# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 21, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం - 10 - ఏప్రిల్ - 2025


## భారతదేశ ఐడెంటిటీలో జైన మతం కీలక పాత్ర పోషించింది: ప్రధాని మోదీ



ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవు

ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుంది

## తిరుపతి - కాట్పాడి లైన్ డబ్లింగ్ కు కేంద్రం ఆమోదం



చిత్తూరు, తిరుపతి, వెల్లూరు జిల్లాకు లబ్ధి

రూ.1,332 కోట్లతో డబ్లింగ్ పనులకు ఆమోదం

ఈ ప్రాజెక్టు ద్వారా తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట క్షేత్రాలకు లక్షల్లో భక్తులు తరలి వస్తారు

ఏపీకి సంబంధించి పలు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్

## ఫిర్యాదుల పరిష్కారాల్లో
# వేగం పెంచాలి

ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

- వినతుల స్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలన్న సీఎం చంద్రబాబు
- గ్రీవెన్స్‌లపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల్లోనే అత్యధిక ఫిర్యాదులు వస్తున్నాయని అధికారుల వివరణ



అమరావతి: ప్రజా ఫిర్యాదులు, వినతుల పరిష్కారంలో మరింత వేగంగా స్పందించాలని, ఎప్పటికప్పుడు దరఖాస్తుదారులకు గ్రీవెన్స్ స్థితిని తెలియజేసే సమాచారం అందించాలని, ఇందుకోసం ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పరిష్కరించగలిగే వినతులను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని మిగతా.. 2లో

## దేశవ్యాప్తంగా భానుడి భగభగలు..

- భానుడి భగభగలకు జనాలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు
- దేశంలోని పలు రాష్ట్రాలను వేడిగాలులు వణికించాయి



ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి . పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే భారీగా నమోదవుతున్నాయి. భానుడి భగ ˘భగలకు జనాలు బయటకు వెళ్లాలం టేనే జంకుతున్నారు. వృద్ధులు, పిల్లలు ఉక్కపోతకు అల్లాడిపోతున్నారు. దేశంలోని పలు రాష్ట్రాలను వేడిగా లులు వణికించాయి. దేశరాజధాని ఢిల్లీ సహా గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా ఎడారి రాష్ట్రం రాజస్థాన్ లోని బార్మర్ లో దేశంలోనే అత్యధికంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అక్కడ 46.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైటనట్లు మిగతా.. 2లో



## కేంద్ర సహకారాన్ని అందిపుచ్చుకొని అమరావతి అభివృద్ధి

అమరావతి: నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై భాజపా ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని అన్నారు. ఈ మేరకు ఆమె సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వీడియో విడుదల చేశారు.

మిగతా.. 2లో



## వక్ఫ్ సవరణ చట్టం అమలుపై సీఎం మమత సంచలన ప్రకటన



## వరుసగా రెండోసారి వడ్డీ రేట్లు సవరించిన ఆర్‌బీఐ

- రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు తగ్గింపు
- 6.25 నుంచి 6 శాతానికి దిగొచ్చిన రెపో రేటు

## ఇది కేవలం మా ఇల్లు కాదు... మా నిబద్ధతకు ప్రతీక

### అమరావతిలో చంద్రబాబు నూతన ఇంటి భూమిపూజ

**ఇది తమ కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజు**

**చంద్రబాబు ఇంటి నిర్మాణం ఏ కంపెనీకి అప్పగించారో తెలుసా...!**

**ముఖ్యమంత్రి కొత్త ఇంటి నిర్మాణ బాధ్యతలు ఎస్ఆర్ఆర్ సంస్థకు అప్పగింత**



అమరావతి: రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నూతన ఇంటి నిర్మాణానికి నేడు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంపై లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. నాకు, నా కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజుగా నిలిచిపోతుంది. కోట్లాది మంది ప్రజల కలల ప్రతిరూపం మిగతా.. 2లో

## అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకి కేంద్రం పచ్చజెండా

**ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్రహోంశాఖ ఆదేశాలు జారీ**

**ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి**

**ఫిబ్రవరి 3న కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం**




దిల్లీ: ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన

## రేవంత్ పంపిన బిల్లుపై కేంద్రం చర్యలు తీసుకోవట్లేదు

దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలి

దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలి

ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోంది




అహ్మదాబాద్: దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు మిగతా.. 2లో



## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు

- భారత్‌కు టెన్షన్.. ఫార్మారంగంపై సుంకాలకు ట్రంప్ సిద్ధం..!
- ఫార్మా రంగంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దృష్టి

## బీజేపీని ఖతం చేస్తా..

- రాహుల్ సమక్షంలో రేవంత్ పవర్‌ఫుల్ స్పీచ్
- మోదీ గ్యారంటీలతో దేశ ప్రజలను బీజేపీ మోసం చేస్తోంది
- మణిపూర్‌లో అశాంతి, ఢిల్లీలో రైతుల ఆందోళనపై మోదీ ఎందుకు మౌనం వహిస్తున్నారు



- గాంధీ పరివార్‌కు, గాడ్సే పరివార్‌కు మధ్య జరుగుతున్న రాజకీయ పోరాటంలో గెలుపు గాంధేయవాదులదే మిగతా.. 2లో

## ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లు
# రావాల్సిందే

- ఈవీఎంలతో మునుపెన్నడూ లేనివిధంగా బీజేపీ మోసానికి పాల్పడి గెలిచింది
- ప్రపంచమంతా ఈవీఎంల నుంచి బ్యాలెట్ పేపర్ల వైపు మళ్లుతోంది



అహ్మదాబాద్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలతో మునుపెన్నడూ లేనివిధంగా బీజేపీ మోసానికి పాల్పడి గెలిచిందని, ఈరోజు కాకపోయినా రేపైనా వాస్తవాలు బయటపడతాయని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అంటున్నారు. ఈ క్రమంలో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్లను తిరిగి తీసుకురావాల్సిందేనని గట్టిగా గళం వినిపించారాయన. ఏఐసీసీ సమావేశంలో పార్టీ కేడర్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ఖర్గే.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచమంతా ఈవీఎంల నుంచి బ్యాలెట్ పేపర్ల వైపు మళ్లుతోంది. కానీ, మనం ఇంకా ఈవీఎంలనే ఉపయోగిస్తున్నాం. ఇదే అతి పెద్ద మోసం. టెక్నాలజీని ఉపయోగించుకుని ఈవీఎంలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. మళ్లీ.. ఈవీఎంల మోసాల్ని నిరూపించాలని వాళ్లే మమ్మల్ని అడుగుతున్నారు. మిగతా.. 2లో

# ట్రంప్ సుంకాలతో అమెరికన్ల పరిస్థితి ఇదీ

ఢిల్లీ: వాణిజ్యపరంగా అమెరికా–చైనా మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో ఒక వీడియో వైరల్‌గా మారింది. డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల దెబ్బతో అమెరికా–చైనా మధ్య వాణిజ్యపరమైన ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి . తన హెచ్చరికలను బేఖాతరు చేసిన బీజింగ్‌పై ట్రంప్ ఏకంగా 104శాతం టారిఫ్‌లు విధించారు. దీనిపై చైనీయులు అక్కసు వెళ్లగక్కారు. అమెరికా ప్రజలను షేమింగ్ చేస్తూ రూపొందించిన వీడియోను వైరల్ చేస్తున్నారు. ఈ ఏఐ వీడియోను టిక్‌టాక్ యూజర్ రూపొందించినట్లు తెలుస్తోంది. ఊబకాయంతో నీరసించిన స్థితిలో ఉన్న అమెరికన్లు గార్మెంట్, తయారీరంగ పరిశ్రమలో పనిచేస్తున్నట్టుగా ఆ దృశ్యాల్లో ఉంది. ఆ పనిచేసీచేసీ వారు అలసిపోయినట్లు కనిపిస్తోంది. వెనక ఒక విషాదకర సంగీతం మనకు వినిపిస్తుంది. వీడియో చివర్లో ట్రంప్ నినాదం.. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' నినాదం వ్యంగ్యంగా రాసి ఉంది. కొన్ని దశాబ్దాలుగా ఈ తయారీ రంగ ఉద్యోగాలను అమెరికా ఔట్‌సోర్సింగ్ చేసిందని, ఇప్పుడు దిగుమతులపై ట్రంప్ వేస్తోన్న టారిఫ్‌లతో ఆ ఉద్యోగాలను అమెరికన్లే చేయాల్సి ఉంటుందనే అర్థంలో దీనిని రూపొందించారు.

'మా వద్ద అన్ని ఆయుధాలున్నాయ్'.. అమెరికా 104% టారిఫ్‌లపై చైనా ఫైర్

"అమెరికా రీ ఇండస్ట్రియలైజేషన్‌పై చైనా ప్రజలు మీమ్స్‌తో ట్రోలింగ్ చేస్తున్నారు" అని ఓ నెటిజన్ ఈ వీడియోను షేర్ చేశారు. దీనికి లక్షల్లో వీక్షణలు వచ్చాయి. అమెరికన్లు ఇలాంటి ఉద్యోగాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారా..? ఒక ఎక్స్ యూజర్ అనుమానం వ్యక్తం చేశారు. "ఈ మొత్తం పరిశ్రమను అమెరికన్లు ఆటోమేట్ చేస్తారు. వారు స్వయం సమృద్ధి సాధించాలని కోరుకుంటున్నారు. అది మంచి ప్రారంభమే. అయితే దానికి వాణిజ్యం యుద్ధం అవసరం లేదు. ఉత్పత్తి అనంతరం తమ వస్తువులు కొనుగోలు చేయాలని అమెరికా ఇతరులను బలవంతం చేస్తుంది. అది ఊహించిందే" అని మరొకరు రాసుకొచ్చారు. పలు దేశాలు తాము ఎగుమతి చేస్తున్న వస్తువులపై అధిక సుంకాలు విధిస్తూ తమ ఆర్థిక వ్యవస్థను కొల్లగొడుతున్నాయని ట్రంప్ ఎన్నోసార్లు ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల అన్నిదేశాల దిగుమతులపై ప్రతీకార సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించారు. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాలు విధిస్తూ వచ్చింది. ఇటీవల పెంచిన సుంకాలతో కలిసి చైనాపై మొత్తం సుంకాలు 54 శాతానికి చేరుకున్నాయి. దీనికి బీజింగ్ తీవ్రంగా స్పందించింది. అగ్రరాజ్యం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. దీంతో భగ్గుమన్న ట్రంప్.. టారిఫ్ ప్రకటనను వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. డ్రాగన్ వెనక్కి తగ్గకపోవడంతో అదనంగా మరో 50శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. తాజాగా నిర్ణయంతో బీజింగ్‌పై మొత్తం సుంకాలు 104 శాతానికి చేరుకున్నాయి.

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

# మరో బాంబు పేల్చారు

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. అతి త్వరలోనే ఫార్మా రంగంపై టారిఫ్‌లు విధించనున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు ఆ ఒక్క రంగాన్ని ఆయన మినహాయిస్తూ వచ్చారు. రిపబ్లికన్ల డిన్నర్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఫార్మారంగంపై టారిఫ్‌లు ఉండనున్నాయి. ఎందుకంటే మనం సొంతంగా ఔషధాలను తయారుచేసుకోము. అవి ఇతర దేశాల నుంచి ఇక్కడికి దిగుమతి అవుతాయి. ఆ రంగంపై మనం విధించనున్న సుంకాలు చూసి కంపెనీలు ఇక్కడే తమ ఫ్యాక్టరీలు పెట్టేం దుకు ముందుకొస్తాయి. ఎందుకంటే అమెరికా చాలా పెద్ద మార్కెట్. అతి త్వరలోనే ఫార్మాపై ప్రధాన టారిఫ్‌ను ప్రకటిస్తాను. దానిని చూసి కంపెనీలు చైనా, ఇతర దేశాలను వీడతాయి. ఎందుకంటే వాటి ప్రధాన ఉత్పత్తులు ఇక్కడే అమ్ముడవుతాయి" అని ట్రంప్ వెల్లడించారు. భారత్‌లోని ఫార్మా సంస్థలు జనరిక్ ఔషధాలను తయారుచేసి అమెరికాకు ఎగుమతి చేస్తున్నాయి. అక్కడి ఆరోగ్య వ్యవస్థలో ఇవి కీలక పాత్రను పోషిస్తున్నాయి. మన దేశంలో తయారయ్యే 40 జనరిక్ ఔషధాలు అమెరికాకే వెళతాయి. 2024 సంవత్సరంలో దాదాపు 8 బిలియన్ డాలర్ల మేరకు ఈ రంగం నుంచి ఎగుమతులు జరిగాయి. ఈ నేపథ్యంలో భారత ఫార్మా రంగంపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తే కచ్చితంగా దాని ప్రతికూల ప్రభావం అమెరికాలోని వినియోగదారులపైనా పడనుంది. అక్కడి ప్రజలు మన దేశం నుంచి వచ్చే చౌక జనరిక్ ఔషధాలను వినియోగిస్తారు. ట్రంప్ నిర్ణయంతో వీటి ధరలు గణనీయంగా పెరగనున్నాయి. ఇది ఆరోగ్యరంగంలో ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది. మరోవైపు ఇప్పటికే జనరిక్ ఔషధాల తయారీలో లాభాలు అతి తక్కువగా ఉంటున్నాయి. దీనికి టారిఫ్‌లు కూడా తోడైతే.. భారత్‌లోని తయారీదారులకు ఇబ్బందులు ఎదురుకావచ్చు. అంతేకాదు.. తయారీదారులకు ఔషధాల కొరత, లాభదాయకత తగ్గడం వంటివి ఎదురుకావచ్చని అంచనా వేస్తున్నారు.

### వక్ఫ్ సవరణ చట్టం అమలుపై

# సీఎం మమత సంచలన ప్రకటన

కోల్‌కతా : కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టం అమలుపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ప్రకటించారు. పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ చట్టం అమలు చేయబడదు అని మమత తేల్చిచెప్పారు. కోల్‌కతాలో జైన్ కమ్యూనిటీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో మమత పాల్గొని ప్రసంగించారు. వక్ఫ్ సవరణ చట్టంతో మైనార్టీలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని సీఎం మమత పేర్కొన్నారు. మైనార్టీ ప్రజలు, వారి ఆస్తులను తాను పరిరక్షిస్తానని ఆమె స్పష్టం చేశారు. విభజించి పాలించాలనుకుంటే బెంగాల్‌లో కుదరదు. తనపై విశ్వాసం ఉంచండి. మీరంతా కలిసికట్టుగా ఉంటామని బలమైన సందేశం ఇవ్వండి. రాజకీయ ఉద్యమం ప్రారంభించాలంటూ రెచ్చగొట్టే వాళ్లను పట్టించుకోవద్దని మమతా బెనర్జీ సూచించారు. వక్ఫ్ బిల్లుపై ముర్షిదాబాద్ జిల్లాలో హింస చెలరేగడాన్ని ప్రస్తావించిన మమతా బెనర్జీ.. బంగ్లాదేశ్‌లో పరిస్థితిని చూడండి. ఈ సమయంలో బిల్లు ఆమోదించి ఉండకూడదు. బెంగాల్‌లో 33 శాతం మైనారిటీలు ఉన్నారు. వారి విషయంలో నేను ఏం చేయాలి?" అని ప్రశ్నించారు. బెంగాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఇండియా అన్నీ కలిసి ఉండేవని చరిత్ర చెబుతోందని, ఆ తర్వాత విభజన చోటుచేసుకుందని, ఇక్కడ నివసించాలని ఎవరైతే అనుకున్నారో వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ప్రజలంతా ఐక్యంగా, బలంగా నిలబడితే ఏదైనా సాధ్యమేనని మమత స్పష్టం చేశారు.

### భారతదేశ ఐడెంటిటీలో

## జైన మతం కీలక పాత్ర పోషించింది: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

## తిరుపతి - కాట్పాడి లైన్ డబ్లింగ్ కు కేంద్రం ఆమోదం

ఢిల్లీ: కేంద్ర మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మూడో సారి అధికారం లోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం ఏపీకి సంబంధించి పలు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా జరిగిన మంత్రివర్గ భేటీలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న తిరుపతి – కాట్పాడి లైన్ డబ్లింగ్ కు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా తిరుపతి, శ్రీ కాళహస్తికి వచ్చే ప్రయాణీకులతో పాటుగా విద్య, వైద్య సంస్థలు ఎక్కువగా ఉండటంతో ఈ ప్రాంతానికి లబ్ది కలగనుంది.


రూ. 1,332 కోట్లతో డబ్లింగ్ పనులకు ఆమోదం

కేంద్రం మంత్రివర్గ భేటీలో తిరుపతి నుంచి కాట్పాడి వరకు రూ. 1,332 కోట్లతో డబ్లింగ్ పనులకు ఆమోదం లభించింది. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట క్షేత్రాలకు లక్షల్లో భక్తులు తరలి వస్తారని చెప్పారు. తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య హబ్‌లుగా ఉన్నా యని అన్నారు. దీనితో రాయలసీమ రీజియన్‌కు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. అదే విధం గా ఎలక్ట్రానిక్స్, సిమెంట్, స్టీల్ తయారీ కంపెనీలకు కూడా లబ్ధి పొందుతాయని అశ్వినీ వైష్ణవ్ వివరించారు.

చిత్తూరు, తిరుపతి, వెల్లూరు జిల్లాకు లబ్ధి

తాజాగా ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టు ద్వారా చిత్తూరు, తిరుపతి, వెల్లూరు జిల్లాకు లబ్ధి చేకూరు తుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో 17 మేజర్, 327 మైనర్ వంతెనలు వస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా 7 పైవంతెనలు, 30 అండర్ పాస్ బ్రిడ్జులు రానున్నట్లు తెలిపారు. 104 కి.మీ మార్గం రోడ్డుకు బదులు రైలు మార్గానికి రద్దీ మళ్లుతుందని వివరించారు. తద్వారా 20 కోట్ల కిలోల కార్బన్‌డయాక్సైడ్ తగ్గుతుందని తెలిపారు.

## వరుసగా రెండోసారి వడ్డీ రేట్లు సవరించిన ఆర్‌బీఐ




ఢిల్లీ: భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) వరుసగా రెండోసారి కీలక వడ్డీ రేట్లను సవరించింది. రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. దీంతో 6.25 నుంచి 6 శాతానికి రెపో రేటు దిగొచ్చింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. దీంతో హోమ్, వెహికల్, పర్సనల్ రుణాలపై వడ్డీరేట్లు తగ్గనున్నాయి. కాగా, ఫిబ్రవరిలోనూ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం దేశీయంగా ద్రవ్యోల్బణం నియంత్రణ దశలోనే ఉంది. 2025 ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.6 శాతానికి దిగొచ్చింది. ప్రధానంగా ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పట్టడంతో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గింది. ఈ క్రమంలోనే బలహీనంగా ఉన్న ఆర్థిక వృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం కోసం వడ్డీ రేట్లను ఆర్‌బీఐ తగ్గించింది. ఇక, ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో ప్రపంచ వాణిజ్యంపై ఆందోళనలు పెరిగిన సంగతి తెలిసిందే. దీంతో యూఎస్‌కు కీలక ఎగుమతిదారుగా ఉన్న ఇండియాలో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొనేందుకు, దేశీయంగా వినియోగం, పెట్టుబడుల సామర్థ్యాన్ని కొనసాగించేందుకు వడ్డీ రేట్లపై ఆర్‌బీఐ కోత విధించింది.

# ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లు రావాల్సిందే

మొదటి పేజి తరువాయి



మళ్లీ.. ఈవీఎంల మోసాల్ని నిరూపించాలని వాళ్లే మమ్మల్ని అడుగుతున్నారు. ఈ విషయంలో యువతరం మేల్కొవాలి. బ్యాలెట్ పేపర్లు కావాలని ముందుకు వచ్చి పోరాడాలి. మహారాష్ట్రలో ఏం జరిగింది?. ఈవీఎంలతో అతిపెద్ద మోసం జరిగింది. అక్కడ ఎలాంటి ఓటర్ల జాబితాను రూపొందించారు?. బీజేపీ 90 శాతం సీట్లు ఎలా నెగ్గింది?. ఎన్నికల చరిత్రలోనే ఇలా ఎప్పుడూ జరగలేదు. అసలు మహారాష్ట్ర ఎన్నికలే పెద్ద మోసం. ఈ అంశాన్ని మేం దాదాపు ప్రతీ చోటా ప్రస్తావించాం. రాహుల్ గాంధీ గట్టిగా గళం వినిపించారు. హర్యానాలోనూ అదే జరిగింది. మా లాయర్లు, నేతలు.. ఆ దొంగలను దొరకబట్టే ప్రయత్నాలు చేస్తూనే ఉంటాం. ఏదో ఒకనాటికి వాస్తవాలు బయటపడక తప్పదు. చట్టసభల్లో ప్రతిపక్షంగా మన గళం వినిపించలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఏకపక్షంగా కేంద్రం బిల్లులను ఆమోదించుకుంటోంది. అలాంటప్పుడు ప్రజల గొంతుకను ఎలా వినిపిస్తాం?. అమెరికా టారిఫ్‌ల మీద చర్చకు అవకాశం ఇవ్వలేదు. మణిపూర్‌పై వేకువ జామున 4 గంటలకు చర్చిస్తామన్నారు. ఉదయం చర్చించాలని నేను అడిగితే తిరస్కరించారు. ప్రభుత్వం ఏదో దాస్తుందో కాబట్టే ఇలాంటి పనులు చేస్తోంది. ప్రజాస్వామ్యాన్ని నెమ్మది నెమ్మదిగా అంతం చేయాలని చూస్తున్నారు. రాజ్యాంగం మీద గత 11 ఏళ్ల దాడి జరుగుతూనే ఉంది. వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మనకు ఉంది. కాంగ్రెస్ పార్టీ దేశ అభివృద్ధి కోసం పలు సంస్థలను స్థాపించింది. కానీ, ప్రభుత్వ సంస్థలను మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేట్ వ్యక్తులపరం చేసింది. జాతి ప్రయోజనాల కంటే.. ప్రైవేట్ వ్యక్తుల ప్రయోజనాలే ముఖ్యంగా ఈ ప్రభుత్వం భావిస్తోంది. ఆఖరికి.. రిజర్వేషన్లనూ ప్రైవేట్‌పరం చేసే ప్రయత్నంలో ఉంది. ఇది ఇలాగే కొనసాగితే దేశాన్ని అమ్మేసే ప్రమాదం లేకపోలేదు. బీజేపీ ఆరెస్సెస్‌లు మతపరమైన అంశాలతో వివాదాలు సృష్టించాలనుకుంటున్నాయి. మసీదుల కింద శివలింగాలను వెతకడం లేదంటూనే ఆ పని చేస్తున్నారు. ప్రధాని మోదీ మంట పెడితే.. ఆరెస్సెస్ దానికి ఆజ్యం పోస్తోంది. రాజస్థాన్ ఆల్వార్ ఘటనతో బీజేపీ దళిత వ్యతిరేక ధోరణి బయటపడింది. పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ సుంకాలు పెంచడం, గ్యాస్ ధరలను పెంచడం ద్వారా ప్రజల నడ్డి విరుస్తున్నారు. దేశంలో అత్యాచారాలు పెరిగిపోతుంటే.. అమిత్ షా కఠిన చర్యలు తీసుకోకుండా ఏం చేస్తున్నారు?. పలు రాష్ట్రాల్లో గవర్నర్లు బిల్లులను ఆమోదించకుండా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచుతున్నారు. తమిళనాడు గవర్నర్‌పై సుప్రీం కోర్టు తీర్పు ఒక చెంపపెట్టు. ప్రజాహితం కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు పలు చట్టాలు చేశాయి. భూసేకరణ చట్టం, నిర్బంధ విద్య, అటవీ రక్షణ చట్టాలు చేసింది. ఈ అంశాలపై మనం పోరాడాల్సిన అవసరం ఉంది.

ఇక డీసీసీలదే పవర్

ఏఐసీసీ విస్తృతస్థాయి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పవర్స్ కట్టబెట్టింది. ఇక నుంచి అభ్యర్థుల ఎంపికలోనూ డీసీసీలదే నిర్ణయమని వెల్లడించింది. ఇది ఏఐసీసీ నిర్ణయంగా ఖర్గే బుధవారం ప్రకటించారు.

# బీజేపీని ఖతం చేస్తా..



అహ్మదాబాద్: గాంధీ పరివార్‌కు, గాడ్సే పరివార్‌కు మధ్య జరుగుతున్న రాజకీయ పోరాటంలో గెలుపు గాంధేయవాదులదేనని తెలంగాణ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఏఐసీసీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని ఖతం చేయడమే తమ లక్ష్యమన్నారు. మోదీ గ్యారంటీలతో దేశ ప్రజలను బీజేపీ మోసం చేస్తోందని విమర్శించారు. మణిపూర్‌లో అశాంతి, ఢిల్లీలో రైతుల ఆందోళనపై మోద ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ మాట ఇస్తే అమలు చేసి తీరుతామన్నారు. రాహుల్ గాంధీ గ్యారంటీ అంటే కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఆ ఇద్దరికే ఉద్యోగాలు

దేశంలో ఉద్యోగాలు లేక యువత ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఏడాదకి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఇప్పటివరకు 20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారని అడిగారు. గాడ్సే వారుసులతో లడాయికి గాంధేయవాదులు సిద్ధంగా ఉన్నారన్నారు. కేవలం మోదీ, అమిత్ షాకు తప్ప సామాన్యులకు ఉద్యోగాలు రాలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మహిళలు, యువత, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆంగ్లయుల కంటే గాంధీజీని చంపిన గాడ్సే వారసులైన బీజేపీ నాయకులతో ఈ దేశానికి ఎంతో ప్రమాదకరమని విమర్శించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో గాంధీ ఆలోచనలతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ నేతలు ఇక ఎక్కువకాలం ప్రజలను మోసం చేయలేరన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాలో రైతు రుణమాఫీ చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేశామని, లక్షలాది మది రైతులు, వారి కుటుంబాల్లో సంతోషం నింపామని చెప్పారు. తెలంగాణలో కులగణన చేశామని, దీనికి అనుగుణంగా రిజర్వేషన్ల పెంపును అనుమతించాని జంతర్ మంతర్‌లో ధర్నా చేశామన్నారు.

బీజేపీకి సవాల్

తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనీయబోనని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టిన గడ్డపై సీడబ్ల్యూసీ సమావేశాలు జరిగాయని, ఇక్కడి సమావేశాల స్ఫూర్తితో తిరిగి తెలంగాణకు వెళ్లి బీజేపీని ఖతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. అక్కడి ప్రజలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి తీరుతామన్నారు. బీజేపీపై ప్రజల్లో విశ్వాసం పోయిందని, రానున్న రోజుల్లో మోదీ ప్రజలను మాయ చేయలేరన్నారు. ప్రజల సమస్యలపై రాహుల్‌గాంధీకి పూర్తి అవగాహన ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు.

# ఫిర్యాదుల పరిష్కారాల్లో వేగం పెంచాలి:ఏపీ సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

పరిష్కరించగలిగే వినతులను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని చెప్పారు. అలాగే పరిష్కరించలేని వినతుల విషయంలో ఫిర్యాదుదారులకు ఎందుకు పరిష్కరించలేకపోతున్నామనే విషయాన్ని సవివరంగా తెలియజేయాలని సూచించారు. గ్రీవెన్స్‌ల పరిష్కారంపై మంగళవారం సచివాలయంలో ప్రత్యేకంగా సమీక్షించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆధార్ నెంబర్, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకోవడం ద్వారానే గ్రీవెన్స్ నమోదు చేయాలని, దీని ద్వారా నకిలీ ఫిర్యాదులు అరికట్టవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే, ప్రభుత్వ యంత్రాంగాన్ని పక్కదారి పట్టించేలా, వ్యవస్థను దుర్వినియోగం చేసేలా ఒకే విషయంపై అదే పనిగా ఎవరైనా ఫిర్యాదు చేస్తూ ఉంటే, అటువంటి వారి వివరాలు సేకరించి, ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వినతులు పరిష్కరించిన తర్వాత ఎవరైతే గ్రీవెన్స్ దరఖాస్తు చేశారో వారి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని చెప్పారు. తనకు నేరుగా వచ్చే గ్రీవెన్స్‌లను ఆయా జిల్లాల కలెక్టర్లు స్వయంగా ఫిర్యాదుదారులతో సంప్రదించి ఫాలోఅప్ చేయడం ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్.. కేవలం ఈ 3 శాఖల నుంచే అత్యధికంగా ఫిర్యాదులు, వినతులు వస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ప్రభుత్వం రీ సర్వేలో నిబంధనలు ఉల్లంఘించడంతో భూ సంబంధిత ఫిర్యాదులు పెరిగాయి. ఫిర్యాదుల్లో ముఖ్యంగా రెవెన్యూ రికార్డుల్లో భూ యజమాని పేరు మారిపోవడం, పట్టాదార్ పాస్ పుస్తకాల్లో పేర్ల సవరణ, రీ సర్వేలో విస్తీర్ణంలో తేడాలు వంటివి ఎక్కువగా ఉన్నాయి. అలాగే, పోలీస్ శాఖకు సంబంధించి ఆస్తి తగాదాలు, సైబర్ క్రైమ్, వైవాహిక సమస్యలు, భూ సంబంధిత తగాదాలు, ఆర్థిక నేరాలతో ముడిపడిన ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయి. మున్సిపల్ శాఖలో కూడా ఫిర్యాదులు ఎక్కువగానే ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ, నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టడం, అనధికార నిర్మాణాలు, ఆస్తి పన్నులు వంటి వాటిపై ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు వివరించారు.

### అమరావతి-హైదరాబాద్

# గ్రీన్‌ఫీల్డ్ హైవేకి కేంద్రం పచ్చజెండా

మొదటి పేజి తరువాయి

పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్రహోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 3న కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. కేంద్ర రోడ్లు–ఉపరితల రవాణా, ఉక్కు, బొగ్గు గనులు, వ్యవసాయ, పెట్రోలియం, రైల్వే తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలతో పాటు విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్రహోంశాఖ పంపించింది. ఈ సమీక్ష సమావేశంలో అమరావతి–హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం పచ్చజెండా ఊపింది. డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖను హోంశాఖ ఆదేశించింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు చేసింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా కొనసాగించాలని.. రెండేళ్లలో అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖను ఆదేశించింది. విశాఖ, అమరావతి, కర్నూలు, హైదరాబాద్ కారిడార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని.. దానిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించింది. గతంలో ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నందున విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. తెలంగాణకు ఆ నిధుల విషయంపై నీతిఆయోగ్‌తో చర్చించాలని అధికారులకు హోంశాఖ సూచించింది.

### కేంద్ర సహకారాన్ని అందిపుచ్చుకొని

# అమరావతి అభివృద్ధి

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఆమె సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వీడియో విడుదల చేశారు. "అమరావతి నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సకాలంలో రాకపోయినా ఈ అంశానికి కట్టుబడి అమరావతిలో మౌలిక వసతుల కల్పనకుగాను కేంద్రం రూ. 2,500 కోట్లు కేటాయించింది. అవుటర్ రింగ్ రోడ్డుకు రూ. 20వేల కోట్లు మంజూరు చేసింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాజపా ఇచ్చిన హామీ మేరకు ప్రపంచ బ్యాంకు ద్వారా రూ. 15 వేల కోట్లు ఏపీకి ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. హడ్కో ద్వారా రూ. 11 వేల కోట్లు ఏపీకి ఇవ్వడానికి ఒప్పందం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 1,400 కోట్లు అందిస్తుంది. రూ. 15వేల కోట్ల మొబిలైజేషన్‌లో 25 శాతం గ్రాంట్‌గా కేంద్రం ఇస్తుంది. ఇందులో భాగంగా ఇటీవల కేంద్రం రూ. 4,285 కోట్లు అందించింది. కేంద్ర సహకారాన్ని అందిపుచ్చుకొని, నిధులను రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలి. అమరావతిని అభివృద్ధి చేయాలి" అని పురందేశ్వరి పేర్కొన్నారు.

# రేవంత్ పంపిన బిల్లుపై కేంద్రం చర్యలు తీసుకోవట్లేదు

మొదటి పేజి తరువాయి

దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. "చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ భాగస్వామ్యం అవసరం" అని రాహుల్ గాంధీ అన్నారు.

### ఇది కేవలం మా ఇల్లు కాదు...

# మా నిబద్ధతకు ప్రతీక

మొదటి పేజి తరువాయి

నాకు, నా కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజుగా నిలిచిపోతుంది. కోట్లాది మంది ప్రజల కలల ప్రతిరూపం రాజధాని అమరావతిలో మా కొత్త ఇంటి నిర్మాణానికి మా నాన్న చంద్రబాబు గారు భూమి పూజ చేయడాన్ని ఎంతో గర్వంగా, కృతజ్ఞతా భావంతో వీక్షించాను. మన రాష్ట్ర భవిష్యత్తు కోసం మా నాన్న ఊహించిన ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని నిర్మించాలన్న కలకు ఇది పునరుజ్జీవనం. ఈ పవిత్రమైన కార్యక్రమంలో నా తల్లి భువనేశ్వరి, నా శక్తికి మూలస్తంభం నారా బ్రాహ్మణి, నా ముద్దుల కుమారుడు దేవాన్ష్ తో కలిసి పాల్గొనడం ఒక దీవెన వంటిది. ఇది మా ఇల్లు మాత్రమే కాదు... మా నిబద్ధతకు ప్రతీక. అమరావతిని మర్చిపోలేదు... దీన్ని మరింత బలంగా, మరింత పట్టుదలతో, ఎన్నడూ లేనంత మరింత అందంగా పునర్ నిర్మిస్తున్నాం. మన రాజధాని మళ్లీ పునరుజ్జీవం పొందుతోంది... అలాగే మన ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తి కూడా దూసుకుపోతోంది" అంటూ లోకేశ్ పేర్కొన్నారు.


చంద్రబాబు ఇంటి నిర్మాణం ఏ కంపెనీకి అప్పగించారో తెలుసా...!

ముఖ్యమంత్రి కొత్త ఇంటి నిర్మాణ బాధ్యతలు ఎస్ఆర్ఆర్ సంస్థకు అప్పగింత

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలోని వెలగపూడిలో తన నూతన నివాసానికి పునాది రాయి వేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రతిష్టాత్మకమైన ఇంటి నిర్మాణ బాధ్యతను ఏ సంస్థకు అప్పగించారనే విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ కీలకమైన ప్రాజెక్టును ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. సచివాలయం వెనుక ఈ9 రహదారి పక్కన 1,455 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ జి ప్లస్ 1 భవనం డిజైన్, నిర్మాణ పనులను ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ పర్యవేక్షించనుంది. ఏడాదిలోపు ఈ నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఈ నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షిస్తారని సమాచారం. ఇప్పటికే హైదరాబాద్, నారావారిపల్లెలో నివాసాలు కలిగి ఉన్న చంద్రబాబు, ఇప్పుడు రాష్ట్ర రాజధాని అమరావతిలో సొంతిల్లు నిర్మించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదిలా ఉండగా, కుప్పంలో కూడా ఆయన మరో నివాసాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం. ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ గతంలో చేపట్టిన పెద్ద ప్రాజెక్టుల అనుభవం దృష్ట్యా, చంద్రబాబు తన కొత్త ఇంటి నిర్మాణ బాధ్యతలను వారికి అప్పగించినట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో ఈ నిర్మాణానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడికానున్నాయి.

# దేశవ్యాప్తంగా భానుడి భగభగలు..

మొదటి పేజి తరువాయి



అక్కడ 46.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైటనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇది సాధారణం కంటే 7.6 డిగ్రీలు ఎక్కువ అని పేర్కొంది. బార్మర్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. జైసల్మేర్‌లో 45 డిగ్రీల సెల్సియస్, చిత్తోర్‌గఢ్‌లో 44.5 డిగ్రీల సెల్సియస్, బికనీర్‌లో 44.4 డిగ్రీల సెల్సియస్, గంగానగర్‌లో 44.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆయా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 7 నుంచి 9 డిగ్రీల సెల్సియస్ ఎక్కువ అని ఐఎండీ తెలిపింది. ఇక దేశరాజధాని ఢిల్లీలోని ప్రాథమిక వాతావరణ కేంద్రం సఫ్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. దీంతో రాజధానిలో ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. సోమవారం సఫ్దర్‌జంగ్‌లో ఉష్ణోగ్రతలు 40.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు ఐఎండీ పేర్కొంది. ఇది సాధారణం కంటే 5.1 డిగ్రీలు ఎక్కువ. గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని మొత్తం 27 స్టేషన్లలో 43 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. వాటిలో కనీసం 19 స్టేషన్లలో వేడిగాలులు నుండి తీవ్రమైన వేడిగాలులు నమోదైనట్లు పేర్కొంది. మరోవైపు గుజరాత్‌లోని సురేంద్ర నగర్‌లో 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజ్‌కోట్‌లో 44 డిగ్రీల సెల్సియస్, అమ్రేలిలో 43.8 డిగ్రీల సెల్సియస్, మహువ, కాండ్లాలో 43.4 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మహువలో సాధారణం కంటే 8.3 డిగ్రీలు ఎక్కువ అని ఐఎండీ పేర్కొంది. మహారాష్ట్రలోని అకోలాలో 44.1 డిగ్రీల సెల్సియస్, నందూర్‌బార్‌లో 43.5 డిగ్రీల సెల్సియస్, జల్గావ్‌లో 43.3 డిగ్రీల సెల్సియస్, అమరావతరిలో 43 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని గుణ, రత్లామ్‌లలో ఉష్ణోగ్రతలు వరుసగా 43.4, 43.2 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యాయి. ఏప్రిల్ 10, 11 తేదీల్లో గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వేడిగాలుల పరిస్థితుల నుంచి ఉపశమనం లభించొచ్చని ఐఎండీ అంచనా వేసింది.

## సివీడ్ ఆధారిత బయోప్లాస్టిక్‌ను అభివృద్ధి చేసిన సిబిఐటి.....
## బయోటెక్నాలజీ విభాగం విద్యార్థులకు జాతీయ స్థాయిలో గుర్తింపు







హైదరాబాద్, శుభోదయం న్యూస్: ప్లాస్టిక్ కాలుష్య సమస్యకు పరిష్కర దిశగా హైదరాబాద్ చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని బయోటెక్నాలజీ విభాగ అధ్యాపకులు మరియు విద్యార్థులు సివీడ్ ఆధారిత బయోప్లాస్టిక్ అభివృద్ధిపై జరుగుతున్న పరిశోధనకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. ఈ బయోప్లాస్టిక్ పూర్తిగా బయోడిగ్రేడబుల్ రూపొందించబడినది మరియు పర్యావరణకి అనుకూలంగా నిలిచిందని బయో టెక్నాలజీ విభాగాధిపతి డా. వై. రాజశ్రీ తెలిపారు. డా. వై. రాజశ్రీ మరియు డా. కె. ధర్మలింగం గారి మార్గదర్శకత్వంలో, విద్యార్థులు పీ. వి. కశ్యప్, ఎస్. శివ ప్రసాద్, మరియు టి. క్రాంతిలు ఈ పరిశోధనలో ముఖ్యపాత్ర వహించారు. వీరు కప్పులు, ప్లేట్లు, బ్యాగులు, బౌల్స్, మరియు ప్యాకేజింగ్ మెటీరియల్స్ వంటి వస్తువులను సివీడ్ ఆధారిత బయోప్లాస్టిక్ ఉపయోగించి విజయవంతంగా తయారు చేశారు. ఇతర సంప్రదాయ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా, ఈ పరిష్కారం పర్యావరణ పరిరక్షణకు సహకరించడమే కాకుండా, సమాజానికి మేలు చేసే స్టార్టప్‌గా ఎదగాలన్న దృక్పథంతో ముందుకు సాగుతోంది. ఈ పరిశోధనకు సంబంధించిన పేటెంట్ ఇప్పటికే ప్రచురించబడిందని తెలిపారు. ఇటీవలి జరిగిన వివిధ పోటీలో ఈ బృందనికి ఎస్ బి ఐ యూత్ ఐడియాతన్ లో టాప్ 100 ఐడియాస్ లో చోటు దక్కించుకుంది. అంతేకాకుండా, ఈ బృందం యూట్యూబ్ స్టార్ అవార్డు మరియు బెస్ట్ స్టాల్ ప్రెసెంటేషన్ అవార్డులను కూడా అందుకున్నారు. ఈ విజయానికి కలశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు , అధ్యాపకులు మరియు విద్యార్థులు , బృందానికి అభినందనలు తెలిపారు.

## ఘనంగా జరిగిన
## ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
## ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో





గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిఖని పట్టణంలో ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగినాయి. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి గారు %ఒ% రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ గారు హాజరై కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఎన్ ఎస్ యు ఐ 54 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖని రీగల్ చౌరస్తా లో ఎన్ ఎస్ యు ఐ జెండాఆవిష్కరించారు అనంతరం కేక్ కటింగ్ చేసి ఈ సందర్భంగా కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ గారు మరియు మెంటం ఉదయ్ రాజ్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర వచ్చినప్పటి నుండి మన దేశం ప్రపంచం తో పోటీ పడాలి అంటే ముందు విద్య వ్యవస్థను అభివృద్ధి, మెరుగు పరచాలని ఒక దృఢ సంకల్పం తో నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారు 1956 లో యూజీసీ నియమాలను ప్రొపోజ్ చేసి దేశంలో 47 సెంట్రల్ యూనివర్సిటీలను నెలకొల్పారు. జవహర్ లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ ని స్థాపించి భారత దేశ చరిత్రలో ఒక గొప్ప సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించారు. ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యా ప్రమాణాలతో ఐఐటీ లను 1950 లో ఏర్పాటు చేసి నీఫ్ట్, ఐ ఐ ఎం లను కూడా ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి సొంతం అని అన్నారు. 1949 లో ఫస్ట్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియమించి 2009 విద్యా హక్కు చట్టం ద్వారా విద్య వ్యవస్థను ఒక క్రమ పద్ధతిలో అమలు చేయడం జరిగింది అని అన్నారు. భారత దేశ యొక్క ఆరోగ్య వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలనే సంకల్పంతో ఎయిమ్స్ ఢిల్లీ 1956 లో ఏర్పాటు చేశారని తెలిపారు, మన తెలంగాణ రాష్ట్ర లో కూడా నీట్ వరంగల్ జె.ఎన్.టి.యు హైదరాబాద్ హెచ్ సి యు బాసర ఐఐటి లాంటి గొప్ప విద్యా సంస్థలను స్థాపించి దూర విద్యా దృష్ట్యా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలల హాజరును పెంచడం మరియు డ్రాప్-అవుట్ రేట్లను తగ్గించడం కోసం మిడ్ డే మిల్ స్కీమ్ ను విస్తరించాయి. ఈ ప్రోగ్రామ్ ద్వారా పిల్లల ఆరోగ్యము మరియు పోషణ స్థితిని మెరుగు పరిచిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీ అని అలానే పాఠశాలలకు హాజరుకావడం మరియు విద్యార్థుల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో సహాయం చేశాయి. ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాలు కొన్ని ఉదాహరణలు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం, పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్స్ మరియు వృత్తి శిక్షణ పథకాలు ప్రవేశపెట్టాయి, ఇవి యువతలకు మంచి ఉద్యోగ అవకాశాలను అందించాయని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తీసుకురావాలని ఎప్పుడు విద్యార్థులకు అండగా ఉంటున ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. సమాజం లో ఒక విప్లవాత్మకమయిన మార్పు కోసం యువత ముందుకు రావాలని దానికి ఎన్ ఎస్ యు ఐ ఒక మంచి మార్గం అని అలాగే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు యువతకు అండగా ఉంటుందని తెలియజేసి విద్యార్థులందరికీ ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ,సోషల్ మీడియా వారియర్లు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## గోదావరిఖని లక్ష్మీ నగర్ లో
## సిరి కేక్స్ అండ్ మోర్ షాపులో ఆకస్మిక తనిఖీలు
## దుకాణ నిర్వాహకుడుకి 20వేల రూపాయల జరిమానా
### ప్రజారోగ్య విభాగం హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ఆధ్వర్యంలో



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) గడువు తేదీ దాటిన ముడి పదార్థాలతో అపరిశుభ్ర వంటశాలలో కేకులు , స్వీట్లు తయారు చేస్తూ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులలో విక్రయిస్తున్న గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని సిరి కేక్స్ అండ్ మోర్ దుకాణ నిర్వాహకుడికి రామగుండం నగర పాలక సంస్థ ఇరవై వేల రూపాయల జరిమానా విధించింది. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశాల మేరకు బుధవారం నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ఏనాడో కాలం చెల్లిన రసాయనాలు , ఇతర పదార్థాలతో కేకులు , స్వీట్లు తయారు చేస్తున్నట్లు గుర్తించి జరిమానా విధించారు. చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఫౌండేషన్ ద్వారా
## 45 మందికి హైదరాబాదులో ఉచిత కంటి ఆపరేషన్లు
### ఆలయ ఫౌండేషన్ సీఈఓ తిట్ల రమేష్, నాయకులు లంక సురేష్






గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్చి 25వ తేది న నిర్వహించిన ఉచిత కంటి శిబిరం లో ఎవరికైతే ఆపరేషన్ అవసరమో వారిని ఈరోజు హైదరాబాద్ లో ననక్ రామ్ గూడ లోని సంకర ఐ హాస్పిటల్ కీ 45 మంది ని తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండేషన్ నాయకులు లంక సురేష్ మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపాండ్ల నరహరి పేద ప్రజలకు సేవ చేయాలనీ మాకు పదే పదే చెప్పారు. అదే ఆలయ ఫౌండేషన్ లక్ష్యం అని,వారు ఇచ్చిన స్ఫూర్తి తో 11వ డివిజన్ లో ఉచిత కంటి శిబిరం మార్చి 25 న నిర్వహించి, కంటి ఆపరేషన్ కోసం ఈరోజు 9వ తేదీన బుధవారం రోజున హైదరాబాద్ కు తీసుకెళ్లడం జరిగింది అని తెలిపారు అంతే కాకుండా రానున్న రోజుల్లో 11డివిజన్ లో ఇంకా అనేక కార్యక్రమాలు చేపడుతామని తెలియజేసారు. ఇంకా ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండేషన్ సీఈఓ తిట్ల రమేష్ బాబు, కీర్తి నాగార్జున, ఎల్.నరేష్ డి.సుకుమార్. ఏల్ వెంకటేష్, బి. కిరణ్, జి. సదానందం, రాజకుమార్, పేషెంట్లు రూపమ్మ, లక్ష్మి,మొండయ్య, గడ్డం లక్ష్మి, ఇంకా అనేకమంది పేషెంట్లు, ఆలయ ఫౌండేషన్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, బస్తీ వాసులు, పెద్దలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ డి పార్టీలో భారీ చేరికలు



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) టిఆర్ఎస్ డీ పార్టీ బలోపేతమే ధ్యేయంగా ఈరోజు స్థానిక 11,వ డివిజన్ లోని కృష్ణానగర్, ఫైవ్ ఇంక్లైన్, ఏరియా, భగత్ సింగ్ నగర్ ఏరియాలకు చెందిన యువకులు మహిళలు తోడేటి బిక్షపతి, బాలసాని కొమురయ్య గౌడ్ వరికొప్పుల సంపత్, శ్రీనివాస్ బాలసాని సరోజన, ములుకుంట్ల గంగమ్మ ల తో పాటు 25 మంది తెలంగాణ రక్షణ సమితి పార్టీలో చేరడం జరిగింది. వీరికి టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం ఇన్చార్జి తోడేటి శంకర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ గౌరవ పార్టీ అధినేత నరాల సత్యనారాయణ గారి నాయకత్వంలో మంచి సిద్ధాంతం తోని కొత్తగా ఆవిర్భవించిన టిఆర్ఎస్ డీ పార్టీని బలోపేతం దిశగా ముందుకు తీసుకువెళ్లడం కోసం రామగుండం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు యువకులు మహిళలు స్వచ్ఛందంగా పార్టీలకతీతంగా టిఆర్ఎస్ డి పార్టీలోకి రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డి పార్టీ యూత్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తొడేటి స్వరూప, జిల్లా కార్యదర్శి మామిడిపల్లి శ్రీనివాస్, జైపాల్ గౌడ్, శ్రీనివాస్ ఓదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకునికి మెరుగైన వైద్యం
## అందించండి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్




రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి(శుభోదయం న్యూస్) పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపతి శంకరయ్య అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లగా మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత ఆస్పత్రి యాజమాన్యాని అడిగి తెలుసుకొని నా కుటుంబ సభ్యుడు ట్రీట్మెంట్ విషయం లో ఎలాంటి కాంప్రమైజ్ కావద్దు ఖర్చు



ఎంతైనా పర్లేదు మెరుగైన వైద్యం అందించాలని గౌరవ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పుట్టినరోజు
## జరుపుకున్న వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) మన గోదావరిఖని శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా నిరంతరం అన్యాయాలను అక్రమాలను అరికడుతూ ఆకతాయిల ఆట కట్టిస్తూ నిరంతరం పారిశ్రామిక ప్రాంతంలో శాంతి భద్రత ధ్యేయంగా పనిచేస్తున్న గౌరవ మన గోదావరిఖని ఒకటో పట్టణ సీఐ ఇంద్రసేనారెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సిబ్బంది మరియు రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, పాత్రికేయులు శుభాకాంక్షలు తెలియజేసినారు.

## రైతులు ధాన్యం
## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
## పిఏసిఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు..




అనంతగిరి, ఏప్రిల్ 09 శుభోదయం న్యూస్: తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్. చైర్మన్ బుర్రావెంకటేశ్వర్లు అన్నారు అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నరకాలైన హెచ్ ఎం టి వడ్లను ఎండబెట్టి తూరుపాల పోసి నాణ్యమైన మద్దతు ధర 1 క్వింటాకు 2320 రూపాయలను పొందాలని అన్నారు అలాగే ప్రభుత్వం నుండి 1 క్వింటాకు రూ 500 రూపాయలు బోనస్ పొందాలని సూచించారు అలాగే మధ్య దళారులను ఆశ్రయించవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు అలాగే కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటలలో డబ్బులు పడేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు ఈకార్యక్రమంలో సిఈవో కొల్లు ప్రభాకర్ రావు మాజీ యంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు ఏ ఈ ఓ అన్వేష్ సెంటర్ ఇన్చార్జి మోతుకూరి రాజారావు టి ఏ సి ఎస్ డైరెక్టర్లు వీరబోయిన వెంకటేశ్వర్లు నేరెళ్ళ సైదులు రైతులు కొల్లు సుబ్బారావు చుండూరు మురళి బుర్రా నాగమల్లేశ్వరరావు బుర్రా పెద్ద గొల్ల వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గద్దె రామారావు మండల బిసిసెల్ కార్యదర్శి వీరబోయిన నాగరాజు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కంటు వేణుమల్లెబోయిన గంగరాజు నాగశేషు నాగేశ్వరరావు ముత్తేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మహాలక్ష్మి



అనంతగిరి ఏప్రిల్ 09 (శుభోదయం న్యూస్): అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో నూతన సంవత్సరం కానుకగా (2025) గ్రామంలో ఆడపిల్ల పుడితే ఎంతోకొంత నగదును ఆడపిల్ల తల్లిదండ్రుల తల్లి పేరుమీద పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఓపెన్ చేసి సుకన్య యోజన పథకం కింద పిక్స్ డిపాజిట్ చేస్తున్నారు ఆ గ్రామస్తులు.దీనిలో భాగంగా ఈ రోజు బుధవారం 09/04/2025రెండో బేబీ గా (2 పాప ) గౌరారపు లోక్య గౌరారపు కోటేష్ లకు అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ఈ గ్రామంలో ఆడపిల్లగా పుట్టటం అదృష్టంగా భావించవచ్చు అలాగే



ఆడపిల్లకు మంచి భవిష్యత్తును అందజేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు. ఆ పాపను ఎవరో ఒకరు ఆశీర్వదించటం కంటే ఈ గ్రామం మొత్తం ఆశీర్వదించడం చాలా గొప్ప పరిణామాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మన ఊరు మహాలక్ష్మి వాలంటీర్లు మరియు గ్రామ పెద్దలు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ పెట్రోల్ డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి : సిపిఐ



ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 9: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి పద్ధతులు పెరిగిన ధరల పైన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకోనిర్వహించారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ పెంచినటువంటి గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని పెట్రోల్ డీజిల్ పై రెండు రూపాయలు పెంచడం వల్ల 30 వేల కోట్లు,వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచడం వల్ల 20వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతుందని ఈ ధరలను నియంత్రించాలని కార్పొరేట్ శక్తులను పెంచి పోషించే ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని వారు తెలిపినారు,రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ మాట్లాడుతూ పేదలు నిరుపేదలుగా మారుతున్నారు వ్యాపారవేత్తలు బడా వ్యాపారవేత్తలుగా మారుతున్నారని వంట గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం వల్ల మళ్ళీ కట్టెలపోయే దిక్కు అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి మాట్లాడుతూ నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని వారన్నారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి కొంకుల రాజేష్, బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు గుండా సరోజ, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండు బానేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బొల్లం సోనీ, నాయకులు రత్నం రాజం, బొల్లం తిలక్ అంబేద్కర్, ఉప్పులేటి శంకర్, గోలేటి రాయలింగు, బండారి శంకర్, కెమెరా దుర్గయ్య, రాధాకృష్ణ, కుందేళ్ళ శంకర్, అందుగుల రాజేందర్, అంబాల ప్రభుదాస్, తిప్పారపు శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మిక సంఘానికి నూతన అధ్యక్షుడిగా రాసకొండ శ్రీనివాస్



ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 9: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కమిటీ రామగిరి మహేష్ మాదిగ పట్టణ అధ్యక్షునీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మిక సంఘనికి ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా రాసకొండ శ్రీనివాస్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి మండల ఇంచార్జ్ జిలకర శంకర్ మాదిగ విచ్చేసి నూతన కమిటీ సభ్యులనిశాలువతో సన్మానించిన అనంతరం కార్మికుల సమస్యలను అధికారు తో చర్చించి కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యతలను తెలియజేశారు. బెల్లంపల్లి నూతన కమిటీ సభ్యుల వివరాలు పట్టణ ఉపాధ్యక్షులు రమేష్,రాజేశ్వరి.అధికార ప్రతినిధి తోటపల్లి ప్రతాప్,ప్రధాన కార్యదర్శి బాలరాజు,కార్యదర్శి మధునయ్య,సెక్రటరీ శేఖర్ కోశాధికారి రాములు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు చిన్న రాజం, మచ్చ రాజేష్,నాతర శివ ప్రధాన కార్యదర్శి, రత్నమైలయ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి బిజెపి పట్టణ /క్రియాశీల సభ్యుల సమావేశం







ఉమ్మడిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 9 : బెల్లంపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు పులగంతిరుపతి విచ్చేశారు. వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ మన భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషం అన్నారు అలాగే నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను తెలియజేశారు. ఒక్క భారతీయ జనతా పార్టీతోనే అసాధ్యం కూడా సుసాధ్యం అవుతుందని అన్నారు. అదే విధంగా రాబోయే రోజుల్లో స్తానిక సంస్థల ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి స్తానిక సమస్యల పై కార్యక్రమాలు చేస్తూ ప్రతీ నాయకుడూ కార్యకర్త కృషి చెయ్యాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రవణ్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల ఎస్సీ మోర్చా కార్యదర్శి కోడి సురేష్ సీనియర్ నాయకులు వడ్నాల స్వామి జిదుల రాములు రాధా ఏల్పుల రాజయ్య గంపల చంద్రమౌళి పట్టణ కార్యదర్శి సల్లం సుమలత బూత్ నాయకులు గర్రెపల్లి రాకేష్ చింతకింది లావణ్య ఎర్రోజు శ్రీనివాస్ తోటపల్లి ఓం సాయి గౌస్ షేక్ బాబా పుల్లూరి రాము సోమటెంకి వెంకటేష్ గుడిసెల రాజశేఖర్ జంగంపల్లి సాగర్ కార్యకర్తలు, నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.


## చరిత్రలో నిలిచిపోయే పథకం పేదప్రజలకు సన్నబియ్యం

### కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇంచార్జీ అజ్మీరా శ్యామ్ నాయక్



ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 9: ఈ రోజు ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ అజ్మీరా శ్యామ్ నాయక్ ఆసిఫాబాద్ నియోజక వర్గంలో లింగా పూర్ మండలంలో స్తానిక రేషన్ చౌకధరల దుకానాణ్ణి సందర్శించారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పంపిణీలో పాల్గొన్నారు ఈ సంధర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అనునిత్యం పెద ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీ అని అన్నారు నాడు ఎన్టీఆర్ మహానాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నేడు రేవంత్ రెడ్డి పెరు చరిత్రలో చెరపలేనిది అని అన్నారు పేద ప్రజల ఆకలి కీ ఆత్మగౌరవాన్ని జోడించి నేడు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది అని అన్నారు అధికారంలో వచ్చిన ఆతి తక్కువ కాలం లో ప్రజలకు ఉపయోగపడే యెన్నో మార్పులు చేర్పులు చేసి ప్రజా పాలన సాగిస్తున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో స్తానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాదవ్ రమేష్, జాదవ్ లోకేందర్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ బలరామ్, ఆదివాసి ఏఐసీసీనాయకులు చవాన్ సునీల్ సుద్దాల శ్రీనివాస్ దండుగుల మహేష్ మాజీ సర్పంచ్ నాను నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవం -కర సేవకులను శాలువాతో సన్మానించిన భాజపా మండల పార్టీ





వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోభారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిక్క కృష్ణ హాజరై మాట్లాడుతూ పార్టీ సంస్థాగత బలోపేతం , పార్టీ ఎదుర్కొన్న ఒడిదుడుకులు, మోడీ నేతృత్వంలో వికసిత్ భారత్ గా భారతదేశం అభివృద్ధి చెందుతుందని, అదేవిధంగా ఏప్రిల్ 10, 11, 12 తేదీలలో పార్టీ నిర్వహించ తలపెట్టిన గావ్ చలో కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో విజయవంతం చేయాలని కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఆనాడు రామ మందిరం నిర్మాణం కోసం కరసేవ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు దంతూరి యాదయ్య, బందారపు రాములు, దంతూరి లక్ష్మయ్య లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, బంధారపు రాములు, పార్టీ కార్యక్రమం కో కన్వీనర్ కందుల తానేష్, బచ్చు శ్రీనివాస్, మంద నరసింహ, బొడిగే ఆనంద్, మండల పదాధికారులు లోడే లింగస్వామి గౌడ్, మారోజు అనిల్ కుమార్, కొత్త రామచందర్ యాదవ్, పల్లెర్ల నరసింహ, రంజిత్ రెడ్డి, నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, బుంగమంట్ల మహేష్, జంగయ్య, మీసాల స్వామి, మండలోజ రాజేశ్వర చారి, జనార్దన్ రెడ్డి, బిక్షం, కృష్ణ, యాదయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబేదుల్ల కొత్వాల్ ను కలిసిన తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు



సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 9 (శుభోదయం న్యూస్): తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం అనేది అన్ని రంగాల్లో వెనుకబడిన తుర్క కాశ వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ఒక సంఘం.తుర్క కాశ కార్మికుల హక్కుల కోసం పోరాటమే వారి ధ్యేయంగా పని చేస్తుంది అని తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ అన్నారు.ఈరోజు హైదారాబాద్ హజ్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్ మరియు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ నీ తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ ఆధ్వర్యంలో తెలంగాణ లోని అన్ని జిల్లా కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ (పత్తర్ పోడ్)లు గా పిలువబడే కార్మికుల సమస్యలు వారు పడే కష్టాల గురించి వివరించారు.ఎండ వేడికి తట్టుకొని బండలు కొట్టుకుంటూ జీవన విధానాన్ని కొనసాగిస్తూ బండలు కొట్టే సమయంలో చేతులు,కాళ్ళు విరిగి తీవ్ర గాయాల పాలైన కుటుంబ పోషణ కోసం వేరే దారి లేక అల్లాడుతు కుటుంబాన్ని పోషిస్తున్నారు అని భావోద్వేగానికి గురై వారి కష్టాలను చూసి వారికి తగిన న్యాయం చేయాలని ఆయన అన్నారు.వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మా కార్మికుల సమస్యలు తీసుకెళ్లి మా సమస్యలకు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలి అని అలాగే తుర్క కాశ కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి అని విజ్ఞప్తి చేశారు.తుర్క కాశ కార్మికుల సమస్యలు విన్న తర్వాత తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్,ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ తుర్క కాశ కార్మికుల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంచార జాతుల కార్మికుల కోసం 5 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది అని తెలిపారు. ఈ నిధులతో రాష్ట్రంలోని తుర్క కాశ కార్మిక కుటుంబానికి మొదటి ప్రాధాన్యత గా అందచేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వ ఆశయం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తుర్క కాశ కార్మికులను మరింత ఆదరించి అక్కున చేర్చుకోటుంది అని కార్మిక జీవనమే సమాజహితంగా బతికిన కులాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తూ బాటలు వేస్తుందని తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలకు పెద్ద పీట వేసినట్టే తుర్క కాశ కార్మికులకు వారి ఆశలకు పెద్ద పీట వేస్తుదని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తుర్క కాశ కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కారం అవుతుందని వారు అన్నారు. అనంతరం కార్మికుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు ప్రభుతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర తుర్క కాషా కార్మిక సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుర్క కాశ రాష్ట్ర కమిటీ నాయకులు షేక్ కరీం, అన్ని జిల్లాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ నీ కలిసిన తుర్క కాశ కార్మిక సంఘం నాయకులు



సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 9 (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ నీ హైదరబాద్ లోని తమ నివాసంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల తుర్కకాశ కార్మిక సంఘం కమిటీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి గజ మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం తుర్క కాశ కార్మికులు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తుర్క కాశ కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించి కార్మికులను గుర్తించి బండలు కొట్టుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న తుర్కా కాశ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ని కోరుతూ రాబోయే రోజుల్లో తమ గొంతు చట్ట సభలలో మా కార్మికులు పడే కష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి గట్టిగా వినిపించి తుర్క కాశ కార్మికులు బండలు కొట్టే సమయంలో ప్రమాదం జరిగినప్పుడు ఎక్స్ గ్రేషియా కల్పించాలి అని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలి అని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో త్వరలో ఏర్పడే మంత్రివర్గ విస్తరణలో మీకు తప్పకుండా మంత్రి పదవి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ రాష్ట్ర మంత్రివర్గంలో ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి చోటు కల్పించి మైనార్టీ వర్గాలకు న్యాయం చేకూర్చాలని కోరడం జరిగింది.ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కార్మికుల నాయకులతో మాట్లాడుతూ తుర్క కాశ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి చట్టసభలలో కార్మికుల సమస్యల పై నా గొంతు కార్మికుల పక్షాన వినిపించి కార్మికులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకునే విధంగా కృషి చేస్తానని తెలియపరచారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తుర్క కాశ కార్మిక సంఘం అన్ని జిల్లాల కమిటీల అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేధిత అంబర్, గుట్కా ప్యాకెట్లు పట్టివేత



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): ప్రభుత్వ నిషేధిత అంబర్, గుట్కా, ప్యాకెట్లను పోలీసుల బుధవారం పట్టుకున్నారు. మండల కేంద్రంలో నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు మండల కేంద్రంలోని తనిఖీలు నిర్వహించగా తేరాల నరసింహులు కిరాణం షాపులో తనిఖీలు చేయగా 13 వేల రూపాయల విలువైన 52 అంబర్ ప్యాకెట్లను పట్టుబడినట్లు స్థానిక ఎస్సై శ్రీదేవి తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నిందితుడిపై కేసు నమోదు చేసి, పట్టుబడిన అంబర్ గుట్కా ప్యాకెట్లను షేర్ చేయడం జరిగింది అన్నారు. మండల పరిధిలో ఎవరైనా కిరాణం షాపులలో ప్రభుత్వ నిషేధిత అంబర్, గుట్కా మత్తు పదార్థాలు ప్యాకెట్లను విక్రయిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారమిచ్చిన వ్యక్తుల పేర్లకు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కనకరాజు, బాలాజీ పాల్గొన్నారు.

## తండ్రికి తగ్గ తనయుడుతీగల రాజేష్ గౌడ్ న్యాయవాది...



శుభోదయం న్యూస్, సంగెం: మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన తీగల రాజేష్ గౌడ్ హైకోర్టు న్యాయవాది తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) లీగల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టీఐ డిపార్ట్ మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ లీగల్ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ బుధవారం తన కార్యాలయంలో రాజేష్ కు నియామక పత్రం అందజేశారు. ఉన్నత న్యాయస్థానంలో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీగల రాజేష్ సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించినట్లు పొన్నం అశోక్ గౌడ్ తెలిపారు. రాజేష్ తండ్రి అయిన తీగల రవీందర్ గౌడ్ తన జీవిత కాలమంతా ప్రజాసేవకే అంకితం చేసినట్లు రాజేష్ తెలిపారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కు మంత్రులు కొండా సురేఖ కి, సీతక్క కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమాలు





శుభోదయం న్యూస్, వరంగల్ : 8 ఏప్రిల్ 2025 నుంచి 22 ఏప్రిల్ 2025 వరకు జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమాల సందర్భంగా ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ 32,40 డివిజన్ ఆర్ఆర్ తోట, రజక వాడ, బీరన్న కుంట అంగన్వాడీ కేంద్రంల సూపర్వైజర్ బత్తిని రమాదేవి ఆకస్మిక తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా తల్లులకు మొదటి వెయ్యి రోజుల ప్రాధాన్యత అంటే గర్భధారణ సమయం నుండి బిడ్డ వయసు రెండు సంవత్సరాలు వచ్చే వరకు తీసుకోవాల్సిన ఆహార నియమాలు, వ్యాధినిరోధక టీకాల గురించి వివరించడం జరిగింది. రెండు సంవత్సరాల లోపు పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గమనించి బాలింతల గృహ సందర్శనలు చేసి వారికి ఆరు నెలలు కేవలం తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అక్షరాభ్యాసము, అన్నప్రాసన పోషణ పక్షం ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, రాధా ఆయాలు శిరీష, యాకోబి, పర్యవేక్షణ కమిటీ సభ్యులు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే - చిర్రి




(శుభోదయం న్యూస్), జీలుగుమిల్లి : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. బుధవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్




కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేసారు. డి ఆర్ డి ఏ ద్వారా జీలుగుమిల్లి మండలంలో ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ మరియు ఉన్నత వడ్డీ లేని రుణంతో జీవన సాయం కల్పన స్కీం ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఉపాధ్యక్షులు కర్రి పోతుల రాజకుమార్, పాలోజి దుర్గాప్రసాద్ వెలుగు ఏపిఎం ఎన్ ఝాన్సీ, సిసి అరుణ కుమారి, వి ఓ ఏ లు నార్లపాటి మీనాక్షి, వాసంతి లబ్ధిదారులు బొంతు సామ్రాజ్యం, పాలోజి వెంకాయమ్మ, పింగళి నాగమణి ,తదితరులు పాల్గొన్నారు.

## కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ వరప్రసాద్ తదితరులు బాల్యవాహాల నిర్మూలనకు కృషి చేయాలి- వరప్రసాద్



గన్నవరం, నియోజవర్గం ఇంచార్జ్ సురేష్ - ఉంగుటూరు,ఏప్రిల్ 9 (శుభోదయం న్యూస్): మాల్వివాహాల నిర్మూలనకు అందరూ తమ వంతు కృషి చేయాలని ఉంగుటూరు సర్పంచ్ కాటూరి వరప్రసాద్ అన్నారు. బాల్యవాహాల జరగకుండా అడ్డుకునేందుకు క్షేత్రస్థాయిలో సచివాలయ స్థాయిలో ఓ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ చైర్మన్గా మహిళా సంరక్షకురాలు కన్వీనర్ గా ఏఎన్ఎం అంగన్వాడి వర్కర్లు ఓ కమిటీగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల వారు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను తల్లిదండ్రులు తెలుసుకోవాలని పెళ్లి వయసు వచ్చేవరకు బాల బాలికలకు వివాహాలు చేయకూడదని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ఏర్పాటయిని కమిటీ గ్రామాలలో నిరంతరం నిఘా పెట్టి బాల్యవాహాలను జరగకుండా అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు ,ఏఎన్ఎంలు, సజ్వాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు కార్యదర్శి పెద్దు వాససుదేవారావు



గన్నవరం నియోజవర్గం ఇంచార్జ్ సురేష్ , ఏప్రిల్ 09( శుభోదయం న్యూస్)కృష్ణా జిల్లా గన్నవరం మండలం లో భారత స్వతంత్ర సమరయోధుడు భూ పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ గన్నవరం నియోజకవర్గ సమితి కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు.బుధవారం గన్నవరం సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యదర్శి పెద్దు వాసుదేవరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలంలో పనిచేసే పనిచేసిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరి అన్నారు సి ఆర్ జీవితం ఒక విప్లవ ఇతిహాసం అని మహోన్నత మానవతా వాది అన్నారు. భారత రైతాంగం విముక్తి శ్రామిక ప్రజల కోసం పోరాడిన సి ఆర్ అన్నారు. దేశమే కుటుంబం గా ప్రజలే సర్వసరంగా జీవితాన్ని అంకితం చేసిన విప్లవ మూర్తి సి ఆర్ అన్నారు. సి ఆర్ ఉన్నత చదువు కోసం బెనారస్ వెళ్లిన కామ్రేడ్ సి ఆర్ అక్కడే ఆర్ఎస్ఎస్ వ్యతిరేకంగా విద్యార్థులను సంఘటితం పరిచి యంగ్ కమ్యూనిస్టు లీగ్ స్థాపించారు.విద్యార్థుల్లో స్వతంత్ర కాంక్ష కమ్యూనిస్టు భావజాలాలను రగిలించెందుకు కృషి చేశారన్నారు. జమీందార్ ఆక్రమణలో ఉన్న వేలాది ఎకరాలు పేద వ్యవసాయ కార్మికలకు పంపిణీ చేశారు.దేశవ్యాప్తంగా బూస్వామీ లపై భూ పోరాటాలను ప్రభావితం చేసింది సి ఆర్ అన్నారు.పేదరికం తొలగాలంటే భూమి సమస్య పరిష్కారం కావాలని పేదలకు భూమి దక్కాలని బలంగా నమ్మిన జ్ఞాని సి ఆర్ అన్నారు. సంపన్న కుటుంబం నుండి వచ్చి ప్రజల కోసం సర్వం త్యాగం చేసిన ఆదర్శ కమ్యూనిస్టు సి ఆర్ అన్నారు ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కట్టవరపు విజయరావు, చాగంటిపాటి వెంకటేశ్వరవు నూతక్కి మోహనరవు,కట్టవరపు మోహన్ రావు,, చాగంటిపాటి అశోక్ కుమార్ బొడ్డపాటి రాంబాబు,సాదిక్,సతీష్,నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం వలన నష్ట పోయిన పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



గన్నవరం, నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్ ): కృష్ణా జిల్లా, గన్నవరం మండలం బి బి గూడెం గ్రామ రైతులు పొగాకు పంటకు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగుచేసారు మొన్నా వచ్చిన అకాల వర్షం వలన లక్షది రూపాయలు నష్టపోయారు ఆ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేయాలి లేదా వారందరికి నష్ట పరిహారం ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని ఈ రోజు బి బి గూడెం గ్రామం వెళ్లి వర్షానికి దెబ్బ తిన్నా పొగాకు పంటను రైతులతో పాటు చుసిన తరువాత జిల్లా కలెక్టర్ గారికి లేటర్ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి తెలిపారు.సంకేతిక కారణాలతో లోకల్ అధికారులు రైతులను భయ పెడుతున్నారని ఇది సరికాదని పొగాకు రైతులను ముంచిన ఈ అకాల వర్షం గన్నవరం మండలం బిబి గూడెం రైతులు ను కంట తడి పెట్టించినదని రైతులుఅందోళనచెందుతున్నారు.కొన్నిఎకరాలలోపొగాకు చేయిగా ఎకరానికి 40 క్వింటాళ్లు దిగుబడి క్వింటాకు 15000 వేలు చొప్పున రేటు పలుకుతుందని రేపో మాపో అమ్మే వాళ్ళం ఇంతలో అకాల వర్షంవచ్చిపొగాకుతడిసిపోయిందని సుమారుగా లక్షలాది రూపాయలు నష్టపోయమని ఆవేదన వ్యక్తం చేసి నట్లు నాతో చెప్పినట్లు కలెక్టర్ గారికి అర్జీలో తెలిపారు సుమారు ఒక్కొక్క రైతుకు 6 లక్షల చొప్పున నష్టం వాటిల్లిందని అందువలన ప్రభుత్వం తడిసిన పొగాకును కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ విన్నవించానాన్నారు . గన్నవరం మండల వ్యవసాయాధికారులు బిబి గూడెం గొల్లనపల్లి గ్రామంలోని రైతు పొలాల్లో పంటను పరిశీలించి పంట మొక్కలు ఉండగా పంట నేలమట్టం అయితే ప్రభుత్వానికి నివేదించడానికి అధికారం ఉందని పొగాకు తాళ్లతో కట్టి అమ్మకానికి సిద్ధంగా ఉన్న దానికి నష్టపరిహారం రాదని అని తెలిపినట్లు తెలిసిందని ఇది సరికాదు. రైతులు ఎకరానికి లక్ష రూపాయలు ఖర్చు అయిందని ప్రభుత్వం ఆదుకోకపోతే రైతు అప్పులతో ఆత్మహత్య తప్ప మరో మార్గం లేదని రైతులు తెలిపినట్లు ఆమే తెలిపారు. పొగాకు పంట వేసిన రైతులు బి బి గూడెం గ్రామానికి చెందిన తమ్మిశెట్టిరఘుబాబు4ఎకరాలు, గొంది వెంకట శోభన చలపతిరావు 7 ఎకరాలు, గొల్లనపల్లి గ్రామ రైతు యనమదల సుబ్బారావు 4 ఎకరాలు, మరికొందరు రైతులు నష్ట పోయారని ఈ నష్ట పోయిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా పరిశీలించటానికి జిల్లా స్థాయి అధికారులను పంపి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెందే విధంగా సహాయం చేయగలరని కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేసారు. పంటలను పరిశీలించటానికి నాతో పాటు వచ్చిన రైతులు సంఘం ప్రతినిధులు,పెద్దలు అయిన కాట్రూ ధర్మారావు గారు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ఉప్పలమ్మ తల్లి దీవెనలు ఉండాలి :యార్లగడ్డ



గన్నవరం : నియోజవర్గం ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్ ) గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి ఉప్పలమ్మ తల్లి దీవెనలు ఉండాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కోరారు. టిడిపి నాయకులు కాసరనేని రాజా మైలవరం మండలం, చంద్రాల గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఉప్పలమ్మ తల్లి –ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట చేసి కళ్యాణోత్సవం జరిపారు.ఈ సందర్భంగా బుధవారం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ వెంకట్రావు ఉప్పలమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గన్నవరం నియోజకవర్గ ప్రజల సుఖశాంతులతో ఉండాలని, నియోజవర్గంతో పాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. తల్లి ఆశీస్సులతో గన్నవరం నియోజకవర్గాన్ని పూర్తిస్తాయి లో అభివృద్ధి చేస్తానన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. భోజనానంతరం అయన విజయవాడ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, గుండపనేని ఉమా ప్రసాద్, కొమ్మారెడ్డి రాజేష్, దుట్టా శ్రీమన్నారాయణ, కాటూరు విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పంతం నెగ్గించుకున్న నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): వెంకటగిరి పురపాలక చైర్ పర్సన్ నక్క భానుప్రియ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం ఉత్కంఠ పరిణామాల మధ్య బుధవారం వీగిపోయింది. మొత్తం 25 మంది కౌన్సిలర్లు కు గాను 19 మంది వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు అవిశ్వాసం కి వ్యతిరేకంగా నిలవడంతో ఆ తీర్మానం వీగిపోయినట్లు గూడూరు సబ్ కలెక్టర్ , అవిశ్వాస తీర్మానం ప్రొసిడింగ్ అధికారి రాఘవేంద్ర మీనా ప్రకటించారు. మున్సిపాలిటీలో ఉన్న 25 వార్డులో కౌన్సిలర్ లు వైఎస్ఆర్సిపి తరుపున గెలపొందారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ముగ్గురు కౌన్సిలర్లు టిడిపి లో చేరారు. గత నెల 18వ తేదీన వెంకటగిరి మున్సిపల్ కౌన్సిల్ కొలువుదిరి నాలుగేళ్లు పూర్తయిన క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్న నక్క భానుప్రియ పై ఆ నెల 19వ తేదీన 16 మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ ని కలిసి అవిశ్వాస తీర్మానం పెట్టాలని ప్రతిపాదించారు. ఎన్నికల కమిషన్ గురువారం అవిశ్వాస తీర్మానం నిర్వహించగా వైఎస్ఆర్సిపి తరపున 19 మంది కౌన్సిలర్లు నిలిచి అవిశ్వాస తీర్మానం కు వ్యతిరేకంగా ఓటు వేశారు. 6 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం సమావేశానికి గైర్హాజరయ్యారు. దీంతో అవిశ్వాస తీర్మానం విరిగిపోయినట్లు గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ప్రకటించారాష్ట్రంలో తొలిసారి అవిశ్వాస తీర్మానం వెంకటగిరి పురపాలక సంఘంలో పెట్టడం, దీనిలో ఎలాగైనా వైఎస్ఆర్సిపి పట్టు సడలకుండా పక్కా ప్రణాళికతో టిడిపి ప్రలోభాలు, బెదిరింపులకు లొంగకుండా వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు కు అండగా నిలిచి భరోసానిస్తూ వారినిపార్టీ ని వీడకుండా కట్టడి చేయగలరు. నాటకీయ పరిణామాల నడుమ గత పది రోజులుగా ఉత్కంఠ రేపిన మున్సిపల్ రాజకీయాలను నేదురుమల్లి మార్క్ రాజకీయంతో వైఎస్ఆర్సిపి ని మరింత పటిష్ట పరిచారు. ఈ పరిణామం తో టిడిపి అంతర్మధనం లో పడిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు..

## రక్తదానం ప్రాణదానం : ముస్లిం యూత్



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్): నల్లగొండ జిల్లా, దేవరకొండ తాలూకా, నెరడు మండలం, చల్లోతాండ గ్రామానికి, చెందిన జ్ఞానవత్. బుజ్జి అనే మహిళ గర్భసంచి ఆపరేషన్ నిమిత్తము యర్రగొండపాలెం రవీంద్ర ఉదయ్ హాస్పిటల్ లో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతూ ఏం పాజిటివ్ బ్లడ్ అవసరం పడగా హాస్పటల్ సిబ్బంది ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా" షేక్ ఇస్మాయిల్ ను సంప్రదించారు.వెంటనే స్పందించిన ఇస్మాయిల్ పుల్లలచెరువు మండలం ఐటివరం గ్రామానికి చెందిన విశాల్ రెడ్డి అనే యువకుని చేత ఏం పాజిటివ్ బ్లడ్ దానం చేయించి ప్రాణదానం చేయించారు.కనీస మానవత్వం లేని నేటి సమాజంలో ఒక ఫోన్ కాల్ తో స్పందించి ఐటివరం గ్రామం నుంచి వచ్చి రక్తదానం చేసిన విశాల్ రెడ్డిని డా" మన్నే రవీంద్ర డా"పవన్ మరియు సొసైటీ అధ్యక్షులు డా" షేక్ ఇస్మాయిల్ అభినందించారు.

## ఓ వైపు సినిమాలు, మరోవైపు ప్రకటనలు.. ఇంకోవైపు ఫ్యామిలీ టూర్స్..



మహేష్కే ఎలా సాధ్యం టాలీవుడ్ ఇండస్ట్రీలో మహేష్ బాబుకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎలాంటి వివాదాల జోలికి వెళ్లకుండా తన పనేదో తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు.టాలీవుడ్ ఇండస్ట్రీలో మహేష్ బాబుకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎలాంటి వివాదాల జోలికి వెళ్లకుండా తన పనేదో తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. ఫ్లాపులు వచ్చినప్పుడు కుంగిపోకుండా, హిట్స్ వచ్చినప్పుడు పొంగిపోకుండా చాలా రిజర్వ్డ్గా ఉంటారు మహేష్. అయితే మహేష్ బాబు ప్లానింగ్ అందరికి ఎంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అసలు రాజమౌళితో సినిమా అంటే ఏ హీరోకి అయిన సరదాగా టూర్స్ వెళ్లే ఛాన్స్ రాదు. కాని మహేష్ బాబు మాత్రం రీసెంట్గా ఫ్యామిలీతో షికారుకి వెళ్లాడు.ఏమాత్రం తీరిక ఉన్నా కూడా ఫ్యామిలీతో విదేశాలకు వెళ్లడం మహేష్ కి హ్యాబిట్ గా మారింది. రాజమౌళితో చేస్తున్న సినిమాకి కాస్త గ్యాప్ దొరకడంతో ప్రస్తుతం యూరోపియన్ దేశాలైన ఇటలీ, టస్కనీలో వెకేషన్ కి వెళ్లాడు. మహేష్ తో పాటు నమ్రత, సితార ఘట్టమనేని కూడా ఈ టూర్ లో ఉన్నారు. ఈ ట్రిప్ కి బయలుదేరే ముందు మహేష్ బాబు విమానాశ్రయంలో తన పాస్పోర్ట్ను కూడా చూపించాడు. ఇప్పుడు ఆన్ సైట్ నుంచి అద్భుతమైన ఫోటోలు షేర్ చేస్తూ ఫ్యాన్స్కి మంచి కిక్ ఇస్తున్నాడు. మహేష్ బాబు ఫ్యామిలీ రోమ్ విజిట్ తర్వాత టస్కనీకి వెళ్లింది. అక్కడి నుంచి లైవ్ ఫోటోలు షేర్ చేస్తున్నారు.ఈ వెకేషన్ కి వెళ్లే ముందు రాజమౌళి తో ఎస్.ఎస్.ఎం.బి 29 కి సంబంధించి రెండు ప్రధాన షెడ్యూళ్లను పూర్తి చేసాడు మహేష్. ఏప్రిల్ చివరి నుంచి మూడో షెడ్యూల్ ని ప్రారంభిస్తాడని సమాచారం. ఓ వైపు వృత్తిగతంగా ఎంత బిజీగా ఉన్నా కూడా, కుటుంబ జీవితాన్ని బ్యాలెన్స్ చేస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. రాజమౌళితో సినిమా చేశాము అంటే బందీ అయినట్టే. గతంలో ప్రభాస్, రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి వారు ఇంత సరదాగా బయట తిరిగింది లేదు. కాని మహేష్ బాబు మాత్రం ఓవైపు రాజమౌళితో సినిమా చేస్తూనే మధ్యలో ప్రకటనలు, ఇంకో వైపు ఫ్యామిలీతో టూర్స్ సాగిస్తున్నాడు. ఇది కేవలం మహేష్ బాబుకి మాత్రమే సాధ్యం అని ఆయన అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

## రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీగా మాదాల వెంకట సుబ్బారావు.



కనిగిరి,రిపోర్టర్- జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):వైసీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారి దీవెనలతో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారి ఆశీస్సులతో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ గా మాదాల వెంకట సుబ్బారావు గారు నియమితులైన సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ రోజు కనిగిరి వైసీపీ కార్యాలయం లో ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ నిమర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి దుశ్శాలువతో ఘనంగా సత్కరించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు...ఈ సందర్భంగా రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీగా ఎన్నికైన మాదాల వెంకట సుబ్బారావు గారిని ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో విష్ణు, కొమ్మి కాటంరాజు,రాగి బ్రహ్మయ్య, సవరం రాజేష్, శ్యామల సాంబిరెడ్డి, రమణారెడ్డి, ఇండ్ల నంద కిషోర్,ఇండ్ల విష్ణు వర్ధన్, ఇండ్లరామకృష్ణ,రాగి మహాలక్ష్మయ్య,బాపట్ల రామకృష్ణ,వేణుబాబు, తదితరులు పాల్గొన్నారు..

## చెంచు గిరిజనులకు ఉపాధి హామీ కార్డుల వినియోగముపై అవగాహన.



దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట శివ ప్రసాద్ చెంచు గిరిజనులకు ఉపాధి హామీ పథకంపై అవగాహన బుధవారము నిర్వహించారు. శ్రీశైలం ఐటీడీఏ పీఓ వెంకట శివ ప్రసాద్ మాట్లాడు తూ ప్రతి చెంచు కుటుంబము ఉపాధి హామీ కార్డు కలిగి ఉండాలని ప్రజలందరూ ఉపాధిహామీ కార్డు ద్వారా150 రోజుల పని దినాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు.ఈ కార్డులను ఐటీడీఏ 3 జిల్లాలు నంద్యాల పల్నాడు ప్రకాశం పరిధిలోని187 చెంచు గ్రామాలలో దశలవారీగా పంపిణీ చేసి వారి జీవనోపాధి ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తామని వివరించారు. ఈ కార్డు ద్వారా చెంచులు వారి కుటుంబంలో ఎన్ని పని దినాలు ఉపయోగించుకున్నారు. వారి బ్యాంకు ఖాతా నంబరు పని దినాలకు వారికి ఎంత డబ్బు



పొందుతారు అని అన్ని విషయాలు సులభంగా తెలుసుకోవచ్చు అని సూచించారు. ఈ జాబ్ కార్డు పుస్తకములో జన్మన్ నరేగా యాప్ ను మొబైల్లో డౌన్లోడ్ చేసుకొని వారు వివరాలు తెలుసుకునే విధానము వివరించటం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా శ్రీశైలం పీఎంయు ఆదర్శ ఎన్జీవో సిబ్బంది చింతల గ్రామంలో ఉపాధి హామీ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ విజయవాడ పి ఎం యు సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కిరణ్ కుమార్ జాబ్ కార్డుల గురించి వివరించారు. పి ఓ వెంకట శివప్రసాద్ 100 చెంచు కుటుంబాలకు కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లా ఏపీఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఈ సందర్భంగా పి ఓ ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో సహాయ సహకార అందించి చెంచు గిరిజనులకు ఉపాదా మీ కార్డులను సక్రమమైన పద్ధతులలో వినియోగించుకునేలా చూడాలని అన్నారుఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ హెచ్ డి ఎస్ సమస్త రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ దోర్నాల కోఆర్డినేటర్ కరుణాకర్ సిబ్బంది పల్నాడు పి ఎం యు ఏ పీ ఓ కమురుద్దీన్ నంద్యాల ఏపీఓ మహబూబ్ బాషా దోర్నాల ఉపాధి టి ఏ లాల అహ్మద్ ఉపాదామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సాధారణ విద్యతో పాటు వృత్తి విద్యలో నైపుణ్యం అవసరం



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాల లోని నైపుణ్య అభివృద్ధికి వొకేషనల్ విద్యార్థుల కోర్సులు ఆటోమోటివ్ మరియు ఐటి ట్రేడ్లలో భాగంగా ఈ నెల( ఏప్రిల్) 3 .వ.తేది నుండి 13 వ.తేది వరకు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం లో పాల్గొంటున్నారు. ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం దోర్నాలలోని ఆటోమొబైల్ షోరూమ్స్, మీ సేవ సెంటర్లో నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వాహనాల సేల్స్, సర్వీసెస్ పని తీరుపై ప్రత్యక్ష



అవగాహన, డేటా ఎంట్రీ, ఫొటో షాప్ వంటి వాటిలో నైపుణ్యం పొందిన వారిచే శిక్షణ అందించడం జరుగుతుంది.ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం లో 10 .వ.తరగతి విద్యార్థులు పాల్గొని అవగాహన పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ దేవి గారు, ఐటీ ఒకేషనల్ ట్రైనర్ సయ్యద్ నాయబ్ రసూల్ గారు, ప్రేమ్చంద్ గారు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ సమావేశం



దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం. ప్రార్థనలో మహిమ ఉంది జీవితాలనే మార్చేస్తుంది హిజ్కియా కన్నీటి ప్రార్థన చేస్తే మరణము నుండి తప్పించడమే కాక 15 సంవత్సరాలు ఆయుష్కాలం పెరిగింది. యెహోషువా ప్రార్థన చేస్తే సూర్యచంద్రులు నిలిచిపోయారు. సంఘము ప్రార్థన చేస్తే చెరసాల బ్రద్దలయ్యింది. దేవునికి చేసే ప్రార్థనలో మహత్తరమైన మహిమ ఉంది అటువంటి ప్రార్థన చేస్తే పాపుల జీవితాలే మారిపోయి పవిత్రలవుతారని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ అడ్వైజర్ డిపి ఏసయ్య అన్నారు. పెద్ద దోర్నాల మండలం ఎడవల్లిలో బుధవారం క్రిస్టియన్ పాస్టర్స్ అండ్



ఇవాంజలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిపి యేసయ్య ప్రసంగిస్తూ నేటి సమాజంలో పరిసయ్యుడులాంటి ప్రార్థన జీవితం కాకుండా సుంకరి పోలిన జీవితం కలిగి ఉండి ప్రార్థన చేస్తే దేవుని మహిమ పొందుతారని వివరిస్తూ ప్రార్థన జీవితాలను మార్చేస్తుందని ఉద్భవించారు. ఈ కార్యక్రమానికి పెద్దదోర్నాల మండల పాస్టర్ల సంఘం అధ్యక్షుడు పాస్టర్ బొప్పూరి ప్రభు దాసు, తంగిరాల యాకోబు, ఊదర డేవిడ్, దర్శనం యోబు,వై ఆశీర్వాదము, చాట్ల విజయ్, వై ప్రకాశం, శ్రీరామ ప్రసాద్,గౌతమ్ చిన్న ఎల్లయ్య, సింగా వెంకటేశ్వర్లు, సింగా ఏసులు, ఆవులయ్య, శాంతి వర్ధన్, పులుగుజ్జు.ప్రభుదాసు, డి.సాల్మన్, సాత్విక్, పూర్ణ కంటి జాషువా, తంగిరాల సురేష్ తదితరులు పాల్గొన్నారు. 1,2, పాస్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిపి ఏసయ్య

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ వై.పాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గుడూరి ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇన్చార్జి - కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్ ): ప్రజల సమస్యల పరిష్కరించుకున్నందుకే ప్రజా దర్బార్ నిర్వహించినట్టు ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు.బుధవారం మండల కేంద్రమైన పుల్లలచెరువు ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని వెంటనే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. పింఛన్, నివేశ స్థలాలు, నివేశ గృహాలు, రెవిన్యూ, పంచాయతీ సమస్యలు అధికంగా వచ్చాయి. వారం రోజుల వ్యవధిలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఎరిక్షన్ బాబు కోరారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టీడీపీ కూటమి నాయకులు,కాకర్ల కోటయ్య, బోగోలు వెంకటసుబ్బారెడ్డి, పయ్యావుల ప్రసాద్, శనగ నారాయణరెడ్డి, మేడికొండ లక్ష్మీనారాయణ, కొలుకులూరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 45 ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో చీఫ్ ఉప్పాల మురళి,(శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం 19,27,30 వార్డులలో బాజపా యువమోర్చా అధ్యక్షులు నాళం నరేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ వికసిత్ భారత్ దిశగా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల గురించి వార్డు ప్రజలకు వివరించారు.కొత్త పంబన్ బ్రిడ్జి రామేశ్వరం తాంబరం మధ్య కొత్త రైలు ప్రారంభించడం, వాలాజ పేట, రాణి పేట, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోని 4- లైన్ల నిర్మాణం, రూ. 8500 కోట్లు విలువైన ప్రాజెక్టుల ప్రారంభానికి పునాది రాయి వేస్తున్నారని రాష్ట్రానికి సగర్వంగా నరేంద్ర మోది పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మారం మణి, ఇమ్మడిశెట్టిరాము, బాలాజీ, సుజిత్, విజయ్, శ్రీనివాసరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల బట్టలు విప్పుతావా జగన్ రెడ్డి : డా.యం.ఉమేష్ రావు




శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : విధి నిర్వహణలో పక్షపాత రహితంగా ఉంటూ, చట్టాన్ని అనుసరించి పై అధికారుల సూచనలతో పనిచేస్తున్న పోలీసు వ్యవస్థలోని మా బిసిల బట్టలు విప్పుతావా జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ప్రశ్నించారు.రాగద్వేషాలకు అతీతంగా విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉంటూ చట్టప్రకారం నడుచుకునే రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ను ఏకవచనంతో సంబోధిస్తూ, అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడిన జగన్ రెడ్డి వెంటనే బిసి సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.జగన్ లాంటి ఓ క్రిమినల్ నాయకుడిగా ఉంటే ఎంతటి ప్రమాదమో నిన్న మరోసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అర్థమై ఉంటుందని తెలుపుతూ, అనంతపురం జిల్లా రాప్తాడులో కురుబ లింగమయ్య కుటుంబాన్ని ఓదార్చే నెపంతో, బలప్రదర్శన ప్లాన్ అమలు చేశారు. సెన్సిటివ్ ప్రాంతం అని ముందే అప్రమత్తమైన పోలీసు అధికారులు 1100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రభుత్వంపై బురదజల్లాలనే దురుద్దేశంతో వైసిపి అల్లరి మూకలు పోలీసులతో కావాలనే ఘర్షణ పడటం, తిరిగి పోలీసులనే నిందించడం జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని ఆరోపించారు.ఒంటి మీద ఖాకీ చొక్కా పడాలంటే ఎంత కష్టపడాలో తెలుసా జగన్ ? ఒక మహిళా ఎస్పీని పట్టుకొని బట్టలు ఊడదీస్తా అంటావా ? ఇదేనా నీ తల్లిదండ్రులు నీకు నేర్పిన సంస్కారం అని ప్రశ్నించారు.ఎవరో ఇస్తే వేసుకునే బట్టలు కాదు పోలీసు యూనిఫాం. కష్టపడి చదివి, పోటీ పరీక్షల్లో నెగ్గి, పోలీసుగా ఎంపికైన తర్వాత వేసుకునేదే యూనిఫాం. ఎవడో వచ్చి ఊడదీయటానికి పోలీసులు వేసుకునే యూనిఫాం అరటి తొక్క కాదని జగన్ రెడ్డిని హెచ్చరించారు.తాను ముఖ్యమంత్రిగా అధికారం ఎలగబెట్టిన ఐదు సంవత్సరాల పాటు తన సొంత సామాజిక వర్గానికి చెందిన వారికి మాత్రమే అధిక ప్రాధాన్యత కలిగిన స్థానాలలో పోస్టింగులు ఇచ్చి, అన్ని అర్హతలు కలిగిన సమర్ధవంతమైన ఎందరో బిసి, యస్సీ, యస్టీ అధికారులను అప్రాధాన్యతా స్థానాలలో ఉంచి తీవ్రమైన వివక్ష చూపిన కుల పక్షపాతి జగన్ రెడ్డి అని, ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో బిసి అధికారులు కీలక స్థానాలలో ఉండటం చూసి జీర్ణించుకోలేక పోతున్నాడని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు చింతగింజల సునీల్,బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు భాస్కర్, మణి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా ఏర్పాటుచేసిన మూడో రోజు దీక్ష శిబిరంలో పాల్గొన్న కోటేగంటి నబి రసూల్



తాడపత్రి, శుభోదయం న్యూస్: బుధవారం ఉదయం నుంచి దీక్షా శిబిరం తాడిపత్రి పట్టణంలో మైనారిటీ పెద్దలు మరియు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కోటే నబి రసూల్ డి దస్తగిరి (నేతాజీ స్కూల్) రజాక్ (ఆటోనగర్) ఎస్ పక్రుద్దీన్ (కార్పెంటర్) సిలార్ దస్తగిరి సెక్రెటరీ కడియాల పెద్ద హాజీ ఉపాధ్యక్షులు డి.కె హుస్సేన్ పీరా పాల్గొనడం జరిగింది. వారి ఆహ్వానం మేరకు వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు కు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వద్ద సర్కార్ కాజీ సాహెబ్ హాయత్ భాష గురువులయ



మైనార్టీ మత పెద్దలు సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ మాట్లాడుతూ మనమందరం పిల్లల భవిష్యత్తు బాగుండాలని రామ్ రహీమ్ జీసస్ అని ఆంధ్రప్రదేశ్ లో కుల మతాల అతీతంగా కలిసి ఉన్నాం కలిసి పోరాడుదాం అందరం చేయి చేయి కలిపి కలిసినట్టుగా పోరాడుదాం ఆయనతోపాటు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) గౌరవ అధ్యక్షులు సెక్రెటరీ ఉపాధ్యక్షులు కార్యవర్గ సభలు పాల్గొన్నారు ఈ కార్యక్రమం నందు పట్టణ మైనార్టీ మత పెద్దలు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సభ్యులు మైనార్టీ సోదరులు తో పాటుగా కార్పెంటర్ సంఘం ప్రెసిడెంట్ సభ్యులు బేల్దారి సంఘం ప్రెసిడెంట్ సభ్యులు ఆటోనగర్ లో వర్క్ షాప్ మెకానికులు అందరూ సభ్యులు కుల మతాల అతీతంగా పాల్గొనడం జరిగింది.

# ఈ నెల 12న తెలంగాణ జడ్జిల వార్షిక సమావేశం

ఈ నెల 12న తెలంగాణ జడ్జిల సంఘం వార్షిక జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేసినట్టు ప్రధాన కార్యదర్శి మురళీమోహన్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. సికింద్రాబాద్లోని తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీలో శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ నెల 12న తెలంగాణ జడ్జిల సంఘం వార్షిక జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేసినట్టు ప్రధాన కార్యదర్శి మురళీమోహన్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. సికింద్రాబాద్లోని తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీలో శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహా, హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ లక్ష్మణ్ హాజరుకానున్నారని తెలిపారు. తెలంగాణ జడ్జిల మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ తరఫున మధ్యాహ్నం 2.30 నుంచి 4 గంటల వరకు గృహ నిర్మాణాల గురించి ప్రత్యేక చర్చ ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జడ్జిల సంఘం అధ్యక్షులు కె.ప్రభాకర్‌రావు, బి.పాపిరెడ్డి (హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు)తో పాటు సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

శుభోదయం DIGITAL PAPER
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM



# ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోడీపై తీవ్ర విమర్శలు చేశారు. మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని ఖర్గే ఆరోపించారు. మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) సమావేశాలు జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధిపత్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు భూములకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ (ఆర్థికంగా వెనుకబడిన బలహీన వర్గాలు) రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలనుకుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాలాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియంత్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ యువత మనకు ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు. భారత్‌పై అమెరికా 26 శాతం పన్నులను విధించింది. ఈ విషయంపై పార్లమెంటు చర్చించనీయలేదు. ఈ విషయంపై మేము చర్చించాలని పట్టుబట్టాము. కానీ వారు చర్చకు అనుమతించలేదు. ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చించడానికి బదులుగా.. ప్రభుత్వం పార్లమెంటులో మత విభజన గురించి చర్చించింది. దీనికోసం తెల్లవారుజామున 3-4 గంటల వరకు చర్చలు నిర్వహించింది. మణిపూర్ వంటి అంశాలపై ఉదయం 4.40 గంటలకు ప్రారంభమైంది. ఆరోజు మణిపూర్ అంశంపై మేము తరువాతరోజు మాట్లాడతామని అమిత్‌షాకు చెప్పాము. దీంతో ఈ విషయంపై మమ్మల్ని చర్చకే అనుమతించలేదు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆ నేతలు ఇలాంటివి చేస్తున్నారు అని ఖర్గే విమర్శించారు.

## ఆసుపత్రుల్లో శిశువుల జనన, మరణాల నమోదు ఆలస్యం



న్యూఢిల్లీ : అనేక ప్రభుత్వ ప్రయివేటు, ఆసుపత్రులు.. శిశువుల జనన, మరణాల ధృవీకరణ నమోదు ప్రక్రియ ఆలస్యం వహిస్తున్నాయి. వైద్య సంస్థలు చట్టాన్ని ఉల్లంఘిస్తూ, సార్వత్రిక నమోదును ఆలస్యం చేస్తున్నాయని తేలినట్లు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జిఐ) పేర్కొంది. దీంతో ప్రయివేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో శిశువుల జనన, మరణాల నమోదు 21 రోజుల్లో నివేదించాలని వైద్య సంస్థల్ని హెచ్చరించింది. చాలా ఆసుపత్రులు శిశువుల సంబంధిత బంధువులను నేరుగా రిజిష్టర్ దగ్గరకు వెళ్లి నివేదించమని సలహా ఇస్తున్నాయని ఆర్‌జిఐ తెలిపింది. ఈ నమోదు ప్రక్రియలో వంద శాతానికి చేరుకోవాలనే లక్ష్యం నెరవేరలేదని.. కేవలం 90 శాతమే చేరుకున్నామని గత నెల (మార్చి 17 2025) ఆర్‌జిఐ కార్యాలయ సర్క్యులర్ పేర్కొంది. జనన మరణాల నమోదు (ఆర్‌బిడి) చట్టంలోని 23(2) ప్రకారం ఏదైనా జననం లేదా మరణాన్ని నమోదు చేయడంలో రిజిస్ట్రార్ నిర్లక్ష్యం వహిస్తే.. జరిమానాతో శిక్ష విధించబడుతుందని కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో ఉన్న ఆర్‌జిఐ అన్ని రాష్ట్రాలకు పంపిన సర్క్యులర్ పేర్కొంది. అన్ని రాష్ట్రాలకు పంపిన సర్క్యులర్ 2023లో సవరించిన ఆర్‌బిడి 1969 చట్టం ప్రకారం.. అక్టోబర్ 1 నుంచి జనన, మరణాల నమోదు తప్పనిసరి అని పేర్కొంది. జనన మరణాల ధృవీకరణ ప్రక్రియ సరిగ్గా లేకపోతే జాతీయ జనాభా రిజిష్టర్ (ఎన్‌పిఆర్), రేషన్ కార్డులు, ఆస్తి నమోదు, ఓటర్ల జాబితాలను నవీకరించడానికి సాధ్యపడదని, ఈ డేటా ఆధారంగానే వాటిల్లో మార్పులు చేయడానికి సాధ్యం అని ఆర్‌జిఐ స్పష్టం చేసింది.


## నైట్‌క్లబ్‌లో కూలిన పైకప్పు.. 98 మంది మృతి



శాంటో డొమింగో : డొమినిక్ రిపబ్లిక్‌లో ఘోర ప్రమాదం జరిగింది. నైట్‌క్లబ్ పైకప్పు కూలిపోవడంతో సుమారు 98 మరణించినట్లు అధికారులు తెలిపారు. సుమారు 160 మందికి తీవ్రగాయాలయ్యాయని అన్నారు. 400 మంది అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి. ఈ ఘటన డొమినిక్ రిపబ్లిక్ రాజధాని శాంటో డొమింగ్‌లోని జెట్ సెట్ నైట్‌క్లబ్‌లో జరిగింది. అయితే నైట్‌క్లబ్‌లో ఎంతమంది ఉన్నారనే అంశంపై స్పష్టత లేదని అన్నారు. మృతుల్లో ప్రావిన్షియల్ గవర్నర్, మేజర్ లీగ్ మాజీ బేస్‌బాలర్ పిచర్ ఆక్టావియా డోటెల్‌లు ఉన్నట్లు దేశ అత్యవసర ఆపరేషన్స్ సెంటర్ డైరెక్టర్ జువాన్ మాన్యుయేల్ మెండెజ్ తెలిపారు. పిచర్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించారని అన్నారు. ప్రముఖ మెరెంగ్యూ గాయకుడు రూబీ పెరెజ్ నిర్వహిస్తున్న కన్సర్ట్‌లో రాజకీయ నేతలు, అథ్లెట్లు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రదర్శన జరుగుతున్న సమయంలో మంగళవారం రాత్రి ఒక్కసారిగా పైకప్పు కూలిపోయింది. ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారిలో ఆయన కూడాఉన్నట్లు సమాచారం. కన్సర్ట్ సమయంలో క్లబ్‌లో 500 నుండి 1000 మంది వరకు ఉన్నట్లు తెలుస్తోంది. అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి.

## 'దేశ సమస్యలు తీర్చాలంటే దేశాన్ని ఎక్సరే తీయాలి'..

### ఏఐసీసీ లో రాహుల్



గాంధీ నగర్ : దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. దేశ సమస్యలు తీర్చాలంటే దేశాన్ని ఎక్సరే తీయాలని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో రెండో రోజు 'అఖిల భారత కాంగ్రెస్ కమిటీ' (ఏఐసీసీ) సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. దళితులు,ఆదివాసీలు,పేదల కోసం కాంగ్రెస్ పనిచేస్తోంది. బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ నిత్యం పోరాటం చేస్తుంది. కులగణనతో దేశంలో ఓబీసీల సంఖ్య తేలుతుంది. తెలంగాణలో కులగణన చేపట్టాం. జాతీయ స్థాయిలో జనగణన చేసే వరకు పోరాడుతాం. కుల గణనతో ఏ వర్గం జనాభా ఎంత ఉంటుందో తేలుతుందని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మంగళవారం ప్రారంభమైన ఏఐసీసీ సమావేశాలు కొనసాగుతున్నాయి. 1,700 మంది ప్రతినిధులు దీనికి హాజరయ్యారు. తొలిరోజు ఏప్రిల్ 8న విస్తృత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఏప్రిల్ 9న ఏఐసీసీ సభ్యులతో సమావేశం కొనసాగుతోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ రెండు సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, లోక్‌సభ విపక్షనేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాల సీఎంలు దీనిలో పాల్గొన్నారు.

# మార్కెట్లపై ట్రంప్ పంజా



వరుసగా మూడు రోజులు పతనానికి గురైన స్టాక్ మార్కెట్లు మళ్లీ కాస్త పుంజుకోవడం ఆశావహ పరిణామం. అయితే ఈ పరిస్థితి ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. అగ్రరాజ్యాధినేత ట్రంప్ మహాశయుడు ఏ రోజు ఏ నిర్ణయం తీసుకుంటారో, ఏ రోజు ఏ దేశంపై సుంకాల మోత మోగిస్తారో తెలియదు కాబట్టి, ఏ క్షణమైనా మార్కెట్లు మళ్లీ ఒడిదుడుకులకు గురైతే ఆశ్చర్యపోనక్కరలేదు. ట్రంప్ ప్రతీకార సుంకాలు విధించడం, అందుకు చైనా కూడా దీటుగా ప్రతిస్పందించడంతో సోమవారం స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చవిచూశాయి. కేవలం అమెరికా, చైనాయే కాకుండా జపాన్, హాంకాంగ్, తైవాన్, దక్షిణ కొరియా వంటి ఆసియా దేశాల మార్కెట్లు అల్లకల్లోలానికి గురయ్యాయి. ఇక భారత మార్కెట్ల గురించి ప్రత్యేకంగా చెప్పుకోనక్కర్లేదు. సెన్సెక్స్ 2,200, నిఫ్టీ 742 పాయింట్లు కోల్పోగా, మదుపరుల సంపదగా భావించే బిఎస్‌ఇలోని కంపెనీల మార్కెట్ విలువ సోమవారం ఒక్క రోజే 14 లక్షల కోట్లు తగ్గింది. దిగ్గజ పారిశ్రామికవేత్తలు అంబానీ, అదానీ వంటివారి సంపదకు సైతం మినహాయింపు దక్కలేదు. ఒక దశలో పది సెకన్లలోనే మదుపర్ల సంపద 20 లక్షల కోట్ల రూపాయల మేరకు ఆవిరైపోయిందంటే సుంకాల ఘాతం ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. కోవిడ్ కారణంగా లాక్‌డౌన్ విధించడంతో 2020 మార్చి 23న సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనమయ్యాయి. ఆ తర్వాత ఆ స్థాయిలో మార్కెట్లు పడిపోవడం ఇదే మొదటిసారి. సుంకాల బాదుడు వెనుక ట్రంప్‌కు పెద్ద వ్యూహమే ఉన్నట్లు ఆర్థికవేత్తలు అనుమానిస్తున్నారు. పేరుకు అగ్రరాజ్యమే అయినా, ఆ దేశం మెడపై రుణాల కత్తి వేలాడుతోంది. అమెరికా ఇప్పటివరకూ చేసిన అప్పు అక్షరాలా 36 లక్షల కోట్ల డాలర్లు. పైగా ద్రవ్యలోటు కూడా జిడిపిలో ఆరు శాతానికి చేరుకుంది. అప్పులు చెల్లించేందుకు డబ్బుకు ఇబ్బంది అవుతున్న నేపథ్యంలో దిగుమతులపై సుంకాలు పెంచి, దేశాన్ని ఆర్థిక మాంద్యంలోకి నెట్టి వడ్డీ రేట్లు తగ్గించుకోవాలన్నది ట్రంప్ వ్యూహంగా అనుమానిస్తున్నారు. అందుకనే కాబోలు, స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్నా ట్రంప్ పట్టించుకోకపోగా, సుంకాల కారణంగా ద్రవ్యోల్బణం పెరగదనీ, వడ్డీరేట్లు తగ్గిస్తే అంతా సర్దుకుంటుందని అమెరికా కేంద్ర బ్యాంక్ ఫెడరల్ రిజర్వ్‌పై ఒత్తిడి తెస్తున్నారు. 'అమెరికా బలంగా ఉంది. సుంకాలు విధించిన తర్వాత ఉద్యోగాలు, పెట్టుబడులు అమెరికాకు తిరిగి వస్తున్నాయి. మాతో రాజీకి రావాలని యూరోపియన్, ఆసియా నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు' అని ట్రంప్ దబాయిస్తున్నారు. కానీ రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన చైనా మాత్రం ట్రంప్ బెదిరింపులకు లొంగడం లేదు. అమెరికా ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలు విధించడంతో ఆగకుండా, కీలక ఖనిజాల సరఫరాను నిలిపివేస్తామంటూ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఈ ఇరు దేశాలూ వాణిజ్య యుద్ధానికి దిగితే, ఆ ప్రభావం అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందనడంలో సందేహం లేదు. ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారత్‌కు ఇది మరీ ప్రమాదకరం. మరోవైపు తాజా పరిణామాల కారణంగా భారతీయ ఐటి కంపెనీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అమెరికా, యూరప్‌లలో ఆర్థిక మాంద్యం ఏర్పడుతుందన్న భయాలవల్ల భారతీయ ఐటి కంపెనీలకు కాంట్రాక్టులు తగ్గే అవకాశం ఉంటుంది. మన ఐటి కంపెనీలకు వచ్చే ఆదాయంలో 60 శాతం అక్కడినుంచే కావడం అందుకు కారణం. ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ జెపి మోర్గాన్ సైతం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం నెలకొనే అవకాశాలు 60 శాతం ఉన్నట్లు అంచనా వేయడం ఈ సందర్భంగా గమనార్హం. ఈ దశలో సరికొత్త వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునేందుకు పలు దేశాలు అగ్రరాజ్యం ఎదుట క్యూ కడుతున్నాయంటూ వస్తున్న వార్తల్లో ఆశ్చర్యం ఏముంటుంది? ఇలా ఇప్పటికే 50 దేశాలు ముందుకు వచ్చినట్లు స్వయంగా శ్వేతసౌధం ప్రకటించడం కూడా మంగళవారంనాడు మార్కెట్లు కోలుకోవడానికి గల కారణాలలో ఒకటని చెప్పవచ్చు. కాబట్టి చర్చలు మాత్రమే మార్కెట్ల పతనాన్ని ఆపగలవు. సుంకాల మోత తప్పించుకునేందుకు అగ్రరాజ్యంతో చర్చలు జరపడం మినహా ప్రస్తుతానికి భారత్ ముందు మరో అవకాశం లేదు.

# గోండ్వానా యోధుడు రాంజీగోండు



భారత ప్రథమ స్వాతంత్ర్య పోరాటం అంటేనే సహజంగా స్ఫురించేది 1857 సిపాయిల తిరుగుబాటు. మధ్య భారతదేశంలో గోండ్వానా ప్రాంతంలో భాగమైన ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీల (గోండుల) నాయకత్వంలోని రాంజీగోండు అధ్వర్యంలో 'రోహిల్లా తిరుగుబాటు' (183860), కుమరంభీమ్ చేసిన 'జోడేఘాట్ తిరుగుబాటు' (193840) దేశంలో ఆదివాసీ తొలి చారిత్రక పోరాటాలుగా నిలిచాయి. రాంజీగోండు స్మరణకు ఆనవాళ్ళు కూడా లేకపోవడం పాలకుల వివక్షకు దర్పణం. మధ్య భారతంలోని మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నివసించే అనేక మంది గిరిజన తెగలలో ప్రధానమైనది గోండు. మధ్యప్రదేశ్ నివసించే గోండులలో మురియాగోండ్, మారియా గోండు ఉపతెగలు కాగా, మహారాష్ట్ర, ఆంధ్ర, ఒడిశాల్లో రాజ్ గోండ్, దుర్వగోండ్ ఉపతెగలుగా ఉన్నాయి. వీరినే 'కోయత్తోర్'గా కూడా పిలుస్తారు. గోండుల పరిపాలన క్రీ.శ. 1240 -1750 వరకు సుమారు ఐదు శతాబ్దాలు సాగింది. గోండ్వానా రాజ్యాన్ని భీం బలాల్ సింగ్ వార్ధా నది పక్కన ఉన్న సిర్పూర్ (టీ)ను రాజధానిగా చేసుకొని పాలించాడు. తర్వాత అతని వారసులుగా బలాల్ సంగ్, హెర్సింగ్, తల్వార్ సింగ్, కేర్ సింగ్, రాంసింగ్, సూర్జా బలాల్ సింగ్ గోండ్వానా రాజులుగా పరిపాలన సాగించారు.సూర్జా బలాల్ సింగ్ ఢిల్లీ సుల్తానుల సైన్యంతో యుద్ధంచేసి విజయం సాధించారు. సుల్తానులు గోండ్వానాలోని దక్షిణ మండల ప్రాంతాన్ని షేర్ 'షా' బిరుదును గోండుల తొలి బలాల్ సింగ్‌కు కానుకగా ఇచ్చారు. అందుకే గోండురాజులు తమ పేరు చివర సింగ్‌కు బదులుగా 'షా' పెట్టుకున్నారు. బలాల్ సింగ్ తనయుడు ఖందియా బలాల్ షా రాజధానిని సిర్పూర్ (టి) ముర్తి చంద్రాపూరుకు మార్చాడు. తొమ్మిది మంది గోండు రాజులలో చివరివాడైన నీల్ కంఠ షా ను మరాఠీలు బందీచేసి చంద్రాపూర్‌ను ఆక్రమించుకున్నారు. దీంతో గోండ్వానా ప్రాంతం క్రీ.శ. 1750-1802 వరకు మరాఠీల ఆధీనంలోకి వెళ్ళింది.మరాఠీ రాజులు బ్రిటిష్‌వారికి తలొగ్గి గోండ్వానాను తెల్లదొరలకు అప్పగించారు. దీంతో గోండుల పాలన అంతమై ఆంగ్లేయుల, నైజాంల పాలన ఆరంభమైంది. ఆదిలాబాద్ జిల్లాలోని గోండుల్లో ధైర్యశాలిగా పేరున్న మార్సికోల్ల రాంజీగోండ్ 1838- 1880 మధ్యకాలంలో నాటి జనగాం (ఆసిఫాబాద్) కేంద్రంగా చేసుకొని బ్రిటిష్ సైన్యాలను దీటుగా ఎదుర్కొన్న తొలి గిరిజన పోరాటయోధుడు. బ్రిటిష్ సైన్యంతో ఎదురొడ్డి వీరమరణం పొందిన ఝాన్సీ లక్ష్మీబాయి, ఆ తదుపరి నానాసాహెబ్, తాంతియా తోపే, రావు సాహెబ్‌లు తమ బలగాలతో విడిపోయారు. తాంతియా తోపే నర్మదానది దాటి హైదరాబాద్ సంస్థానంలోకి ప్రవేశించే ప్రయత్నంలోనే నైజాం నవాబుల వల్ల తాంతియా తోపే తమ గమ్యాన్ని మార్చుకున్నారు. తోపే అనుచరగణం రోహిల్లా సిపాయిలు పెద్ద సంఖ్యలో మహారాష్ట్రలోని ఔరంగాబాద్, బీదర్, పర్భనీ, ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశించారు. రోహిల్లా సిపాయిలు అజంతా, బస్మత్, లాథూర్, మఖ్తల్, నిర్మల్ ప్రాంతాలను పోరాట కేంద్రాలుగా చేసుకున్నారు. రోహిల్లాల నాయకుడిగా ప్రకటించుకున్న రంగారావు నిజాం ప్రభుత్వాన్ని, బ్రిటిష్ వాళ్లను తరిమేసేందుకు పూనుకున్నాడు. సైనిక బలగాల శిక్షణలో భాగంగా ప్రజల్ని ఉత్తేజితుల్ని చేసే క్రమంలో బ్రిటిష్ సైన్యానికి పట్టుబడ్డారు. యావజ్జీవ శిక్ష అనుభవిస్తూ రంగారావు అండమాన్ జైలులో1860లో మరణించాడు. ఆ తర్వాత రోహిల్లాల తిరుగుబాటు రాంజీ గోండ్ నాయకత్వంలో తీవ్రరూపం దాల్చింది. రోహిల్లా సిపాయిల తిరుగుబాటు ప్రధానంగా అసిఫాబాద్ తాలూకా నిర్మల్ కేంద్రంగా జరిగింది. అది ప్రధానంగా గోండులు, కోలాము, కోయతెగల గిరిజనులుండే ప్రాంతం. రాంజీ గోండ్ సారథ్యంలో రోహిల్లా సిపాయిల తిరుగుబాటుగా మారింది. బ్రిటిష్ రోహిల్లాల మధ్య తిరుగుబాటు తుది కీలక ఘట్టం 1880 మార్చి, ఏప్రిల్లో జరిగింది. బ్రిటిష్ ప్రభుత్వం గోండుల తిరుగుబాటును అణచివేసే బాధ్యతను కల్నల్ రాబర్ట్‌కు అప్పజెప్పింది. బ్రిటిష్ వారి ఆకృత్యాలతో గోండు గిరిజనులు బానిస బతుకులు వెళ్ళదీశారు. తెల్లదొరల నిర్బంధాన్ని వ్యతిరేకించడం, వెట్టికి ప్రతిఫలం ఆశించడాన్ని తెల్లదొరలు సహించలేకపోయారు. సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూర్, లక్సెట్టిపేట, ఉట్నూర్, జాద్ వంటి ఏజెన్సీ ప్రాంతాలు బ్రిటిష్ వారి దౌర్జన్యంతో అల్లకల్లోలంగా మారాయి. రాంజీ నాయకత్వంలో రోహిల్లాలతో పాటు 500 పైగా గోండులు పులిబెబ్బులులై విల్లంబులు, బరిసెలు, తల్వార్లు ధరించి కదనరంగానికి సిద్ధమయ్యారు. వెయ్యి మంది రోహిల్లాలు, గోండులు కలిసి నిర్మల్ సమీప కొండలను కేంద్రంగా చేసుకొని పోరాటం చేశారు. నిర్మల్ సమీప కొండలను స్థావరంగా చేసుకొని పోరాడుతున్న వారిపై నిర్మల్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిజాం బలగాలు వారిపై దాడులు చేశాయి. అడవంతా తుపాకులమోతతో మారుమోగింది. సంప్రదాయక ఆయుధాలతో పోరాటానికి దిగిన ఆదివాసులు ఆధునిక ఆయుధాలు, తుపాకుల ముందు నిలువలేకపోయారు. తెగించి పోరాడుతున్న ఆదివాసులను కాల్చిచంపారు. కడదాకా పోరాడిన రాంజీగోండు సహా 1000 మందిని పట్టుకొని నిర్మల్ నడిబొడ్డున ఉన్న 'ఊడలమర్రి' చెట్టుకు 1880 ఏప్రిల్ 9న ఉరితీశారు. ఆ మర్రిచెట్టు ఇప్పుడు 'వెయ్యి ఉరిల మర్రిచెట్టు' గా ప్రసిద్ధి. అలాగే ఆ చెట్టు అమాయక అడవిబిడ్డల ఆర్తనాదాలను, బ్రిటిష్ నిరంకుశత్వాన్ని ఛేదించిన వైనాన్ని అణువణువునా జీర్ణించుకొని ఉంది.

# బంగ్లా తీరు మారాల్సిందే!



ఏదైనా మోతాదు మించితే వికటిస్తుంది. ఆశించిన ఫలితం రాకపోగా అనవసర ప్రయాస మిగులు తుంది. బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్‌కు ఆలస్యంగానైనా ఇది అర్థమైందో లేదో సందేహమే. గతవారం ఆయన చైనా పర్యటనకు వెళ్లారు. ఆ పర్యటన విజయవంతమైందని బంగ్లా ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంది. కానీ అక్కడ తెలిసీ తెలియకుండా యూనస్ మాట్లాడిన మాటలవల్ల బంగ్లాకు ఒరిగిందేమీ లేకపోగా, ప్రధాని నరేంద్ర మోదీతో చెప్పించుకోవాల్సివచ్చింది. నిరుడు ఆగస్టులో ప్రజా ఉద్యమం పర్యవసానంగా అప్పటి బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పదవి కోల్పోయి మన దేశంలో ఆశ్రయం పొందినప్పటినుంచీ ఇరు దేశాల సంబంధాలూ దెబ్బతిన్నాయి. అక్కడ మైనారిటీ హిందువులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయి. హత్యలు, అత్యా చారాలు అధికమయ్యాయి. మత ఛాందసవాదుల ప్రాబల్యం ఎక్కువైంది. ఈ పరిణామాల అనంతరం ఇరు దేశాలమధ్యా ఉన్నతస్థాయి భేటీ జరగటం ఇదే ప్రథమం. శుక్రవారం థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన ఏడు దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాల కూటమి బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా యూనస్‌తో విడిగా భేటీ అయినప్పుడు ఉద్రిక్తతలు పెంచే ప్రకటనలు చేయటం మానుకోవాలని మోదీ సూచించినట్టు చెబుతున్నారు. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగు పడాలంటే నిర్మాణాత్మక, ఆచరణీయ వైఖరితో ఉండాలని కూడా సలహా ఇచ్చారట. తమ దేశంపై తప్పుడు ప్రచారం సాగుతోందని బంగ్లా దబాయించినా సామాజిక మాధ్యమాల్లోని వీడియోలు నిజమేమిటో వెల్లడిస్తూ వచ్చాయి. వీటిపై విచారణ జరిపించి బాధ్యులైన వారిని అరెస్టు చేయాలని, ఇవి పునరావృతం కానీయరాదని గతంలోనే మన దేశం డిమాండ్ చేసింది. ప్రస్తుత భేటీలో కూడా మోదీ దీన్ని లేవనెత్తారు. మాజీ ప్రధాని హసీనాను అప్పగించాలన్న యూనస్‌కు... అలా అడగటా నికి ఇది వేదిక కాదని మన విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ చెప్పాల్సి వచ్చింది. యూనస్ పూర్వాశ్రమంలో ఆర్థిక శాస్త్ర ఆచార్యుడు. గ్రామీణ బ్యాంకు వ్యవస్థ రూపశిల్పిగా, మైక్రో ఫైనాన్స్ విధాన నిర్ణేతగా బంగ్లా గ్రామీణ ప్రజల జీవనాన్ని మెరుగుపరిచేందుకు చేసినకృషికి 2006లో ఆయనకు నోబెల్ శాంతి పురస్కారం లభించింది. పలు ఐక్యరాజ్యసమితి అనుబంధ సంఘాలకు సారథ్యం వహించారు. ఇదంతా బాగున్నా షేక్ హసీనాతో వచ్చిన విభేదాల కార ణంగా ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. కేసులు వచ్చి పడ్డాయి. మైక్రో ఫైనాన్స్ వ్యవస్థ వల్ల గ్రామీణులకు మేలు కలగకపోగా అప్పుల్లో కూరుకుపోయారన్న ఆరోపణలూ వచ్చాయి. తనకు ససేమిరా పడని హసీనాకు మన దేశం మద్దతుగా నిలిచిందన్న ఆక్రోశం యూనస్‌కు ఉండొచ్చు. ఇరుగు పొరుగు సత్సంబంధాలతో మెలగటం, ఇచ్చిపుచ్చుకోవటం, అభివృద్ధి సాధించటం అత్యవసరమని ఆయన ఇప్పటికీ గ్రహించలేదని చైనాలో ఆయన చేసిన వ్యాఖ్యలు చెబుతున్నాయి. ఈశాన్య భారత్‌లోని ఏడు రాష్ట్రాలూ సముద్రతీరం లేనివని, కనుక ఈ ప్రాంతంలో అందరూ తమపై ఆధారపడక తప్పదని యూనస్ చైనాలో వ్యాఖ్యానించారు. అక్కడితో ఆగలేదు. మౌలిక సదుపాయాలూ, కనెక్టివిటీ సరిగాలేని ఈ ప్రాంతంలో పెట్టుబడులకు భారీ అవకాశాలున్నాయని చైనాకు గుర్తుచేశారు. అది తెలివితక్కువతనమో, మతిమరుపోగానీ... భారత్‌కు రెండువైపులా 6,500 కిలోమీటర్ల పొడవైన విస్తృత తీరప్రాంతం ఉందన్న సంగతి ఆయనకు తట్టలేదు. ఈశాన్యంలో రహదారులు, రైల్వే నిర్మాణం మరింత మెరుగుపరిస్తే... జలరవాణాను పెంచితే దేశంలోని ఏ తీరప్రాంతంనుంచి అయినా విదేశాలకు ఎగుమతులు చేయటం ఎంత పని! యూనస్ వ్యాఖ్యల్ని అపార్థం చేసుకున్నారని బంగ్లా విదేశాంగ శాఖ ముక్తాయిస్తోంది. కానీ సమయమూ,సందర్భమూ గమనిస్తే అది నిజం కాదనిపిస్తుంది. తాము పాకిస్తాన్‌తోపాటు చైనాకు దగ్గర కాబోతు న్నామని మన దేశాన్ని నేరుగా హెచ్చరించటమే ఇది. బంగ్లాదేశ్‌కు ఆర్థిక కష్టాలు దండిగానే ఉన్నాయి. అందులో కొన్ని స్వయంకృతం. బంగ్లాకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిలిపేశారు. హసీనా పదవీచ్యుతి తర్వాత అక్కడ మతఛాందసుల వీరంగంతో మన దేశం కూడా బంగ్లాను దూరం పెట్టింది. దాంతో నిధుల లేమితో అది సతమతమవుతోంది. ఇటీవల బియ్యం కొరత ఏర్పడి అది పాకిస్తాన్‌ను ఆశ్రయించినా అక్కడినుంచి చాలినంత అందలేదు. పైగా భారత్‌నుంచి వచ్చే బియ్యంతో పోలిస్తే వ్యయం తడిసి మోపెడవుతోంది. ప్రధాన సలహాదారయ్యాక యూనస్‌ను మన ప్రభుత్వం అభినందించినా, భారత్‌లో పర్యటించాలని ఆహ్వానం పంపలేదు. అందుకే తొలి పర్యటనకు యూనస్ కావాలని చైనాను ఎంచుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే చైనాను ఆకాశానికెత్తి మనల్ని చిన్నబుచ్చే యత్నం చేశారు. ఇంతచేసినా 210 కోట్ల డాలర్ల పెట్టుబడికి చైనా సమ్మతించింది. దాదాపు వంద కంపెనీలు 100 కోట్ల డాలర్లమేర మదుపు చేయటానికి అంగీకరించాయి. ఈ రెండు ప్రతిపాదనలకూ నిర్దిష్ట గడువు లేదు. ఎప్పుడొస్తాయో తెలియదు. కానీ బంగ్లాకు తక్షణసాయం కావాలి. అది అధిక ధరలతో, నిత్యావసరాల కొరతతో సతమతమవుతోంది. మత ఛాందసులు ఈ స్థితిని తమకు అను కూలంగా మలుచుకునే పనిలో ఉన్నారు. మోదీ అన్నట్టు సుస్థిర, ప్రజాతంత్ర, శాంతియుత దేశ మన్న అభిప్రాయం కలిగించినప్పుడే బంగ్లాకు అన్నివైపులనుంచీ సాయం అందుతుంది. అరాచక శక్తులకు ఆటపట్టయితే, భారత్ వ్యతిరేకతే ఊపిరిగా బతుకుతానంటే ప్రయోజనం శూన్యం. యూనస్ ఈ సంగతిని ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది.

